
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 25, డిసెంబర్ 2024 16 పేజీలు





## రెవెన్యూ సమస్యలను జాప్యం చేయకుండా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2లో...



- అధికారుల కన్నుసన్నల్లోనే అక్రమ ఇసుక దందా
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
- క్షేత్రస్థాయిలో తనిఖీలకు వెళ్ళని అధికారులు
- కరిగిపోతున్న ఖనిజ వనరులు

## యాదాద్రిలో రెచ్చిపోతున్న.. ఇసుక.. మాఫియా

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి జిల్లాలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. బిక్కేరువాగుకు సమీపంలోని గ్రామాల్లో గల ట్రాక్టర్ యజమానులను ఇసుక మాఫియా బేరసారాలు కుదుర్చుకుని బాహాటంగానే ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంఘటనలు జిల్లాలో నిత్యం చోటుచేసుకుంటున్నాయి. ఇసుక డిమాండ్ అధికంగా ఉండడంతో బిక్కేరువాగులో నీళ్ళు ఉండడంతో వాగుకు సమీపంలోని మట్టిని గుట్టుచప్పుడు కాకుండా రహస్య ప్రాంతాల్లోకి తరలించి నీటితో జల్లెడ పడుతూ కృత్రిమ ఇసుకను తయారు చేస్తున్నారు. ఈ సంఘటన ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల్లో కొనసాగుతుంది. అధికారుల కండ్లేదుటనే ఇసుక మాఫియా బిక్కేరువాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా డంప్‌లుగా

2లో..



## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

తెల్లవారుజాము నుంచే ప్రార్థల్లో పాల్గొన్న ప్రజలు

విద్యుద్దీపాలతో చర్చిల అలంకరణ

వివరాలు లోపలి పేజీల్లో...



## అమల్లోకి రానున్న.. గ్రామ రెవెన్యూ వ్యవస్థ

- జూనియర్ రెవెన్యూ అధికారుల నియామకానికి కసరత్తు
- ఈనెల 28 నాటికి వివరాలు పంపేందుకు చర్యలు
- అర్హతల ఆధారంగా నియామకం
- వివరాల సేకరణలో అధికారులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామాల్లో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పనిచేసిన విలేజ్ రెవెన్యూ అధికారులను వివిధ శాఖలలో నియమించారు. ప్రస్తుతం వారు ఆయా శాఖలో కేటాయించిన విధులను నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వము విఆర్ఓ లను తొలగించిన నేపద్యంలో కాంగ్రెస్ ప్రభు త్వం తిరిగి గ్రామ రెవెన్యూ వ్యవస్థను అమలు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ప్రభుత్వానికి వీఆర్వోల సంఘాలు చేసిన విజ్ఞప్తుల మేరకు స్పందించిన ప్రభుత్వము తిరిగి గ్రామ రెవెన్యూ వ్యవస్థకు అంకురార్పణ చేయనుంది. ప్రస్తుతము వివిధ శాఖల్లో పని చేస్తున్న వీఆర్వోలు అసంతృప్తిగా ఉన్నారు. తిరిగి తమను రెవెన్యూ వ్యవస్థలోనే కొనసాగించాలని కొంతకాలంగా చేస్తున్న విజ్ఞప్తులు ఆందోళనలకు ఫలితం దక్కుతుంది.

2 లో..

## వినియోగదారులకు చైతన్యం కలిగించాలి

భువనగిరి ,డిసెంబర్ 24 ప్రభాతవార్త :

వినియోగదారులు ఎక్కడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్య అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

16లో...



కలెక్టర్ హనుమంతరావు

## పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

చిట్యాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త

పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ



చిట్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

2 లో..

## అమల్లోకి రానున్న గ్రామ రెవెన్యూ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం నిర్ణయం మేరకు గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారి నుండి రెవెన్యూ శాఖ అధికారులు ఆప్షన్స్ కోరుతున్నారు. నెల 28 నాటికి వివరాలన్నీ పంపాలని ఆదేశించడంతో జిల్లాస్థాయిలో అధికా రులు వివరాల సేకరణలో నిమగ్నమ య్యారు. గ్రామ రెవెన్యూ అధికారి లేదా సర్వేయర్ గా పనిచేసేం దుకు విల్లింగ్ చూపాలి. 15 అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ నింపాలని కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశాలు జారీ చేసింది. విద్యా అర్హతల ఆధారంగా రెవెన్యూ శాఖలోకి తీసుకునేలా సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా డిగ్రీ పూర్తి చేసిన వారిని ముందుగా తీసుకొని మిగిలిన వారిని ఏమి చేయాలని ఆలోచనలో ఉన్నారు. సీసీఎల్ఏ పంపిన ఆదేశాల మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కలెక్టర్లు వివరాలను సేకరించి ఈనెల 28 నాటికి వివరాలు పంపినందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో 10,911 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. సీసీఎల్ఏ ఆదేశాల మేరకు పూర్తి వివరాలను వీఆర్వో వీఆర్ఏలు పంపాల్సి ఉంది. ప్రస్తుతము వారు ఎక్కడ పని చేస్తున్నారు, ఏ శాఖలో పనిచేస్తున్నారు తదితర వివరాలను గూగుల్ ఫామ్ లో పేర్కొనాల్సి ఉంటుంది. విద్యా అర్హతలను ప్రధానంగా పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ముఖ్యంగా గణితం సబ్జెక్టుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తుంది. డిగ్రీ పూర్తి చేసిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ఆ తర్వాత ఇంటర్ పూర్తి చేసిన వారి వివరాలను పరిశీలించనున్నారు. గత ప్రభుత్వము గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దుచేసి బలహీనపరిచిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వము భూభారతి చట్టం 2024ను శాసనసభలో ఆమోదం తెలిపిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమించేందుకు నిర్ణయించింది. అర్హతల ఆధారంగా కొంతమందిని సర్వేర్లుగా నియమిస్తు న్నందున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సర్వేయర్ల కొరత కూడా తీరుతుంది. జూనియర్ రెవెన్యూ అధికారి, సర్వేయర్ల పోస్టులను భర్తీ చేసిన తర్వాత ఇంకా ఖాళీగా ఉంటే నోటిఫికేషన్ జారీ చేసి పోస్టులను భర్తీ చేయనున్నారు. గతంలో వీఆర్ఓ, వీఆర్ఏలుగా పని చేసిన వారు విల్లింగ్ చూపుతూనే జూనియర్ రెవెన్యూ అధికారులు గా, సర్వేయర్లుగా నియమించ నున్నారు. గత ప్రభుత్వము రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిపోయిందని నియంత్రించాలని ఉద్దేశంతో వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొందరు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. నేటికీ కోర్టుకు వెళ్లినవారు రెవిన్యూ శాఖలో కొనసాగుతున్నారు. మిగిలినవారు వివిధ శాఖలను జూనియర్, రికార్డ్, సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం నిర్ణయాన్ని మెజార్టీ వీఆర్వోలు స్వాగతిస్తున్నారు. వీఆర్వోలు లేకపోవడంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులపై భారం పడిన సంగతి చూస్తున్నాం. రెవెన్యూ కార్యక్రమాలను కొంతమేరకు పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులకు రెవెన్యూ వ్యవహారాలపై అవగాహన లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి . రెవెన్యూ శాఖ నుండి జారీ చేయాల్సిన పలు ధ్రువపత్రాలు పొందేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో అర్హత కలిగిన వారు సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నారు. అన్ని కోణాల్లో పరిశీలించిన ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో తిరిగి గ్రామ స్థాయిలో వీఆర్వోల వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది. కొద్ది రోజుల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఏమైనాపటికీ గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ ఏళ్ల తరబడి కొనసాగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులకు సంబంధించి వివరాలు తెలుసుకోవాలంటే రెవెన్యూ వ్యవస్థ అందుబాటులో ఉండాలి. వీఆర్ఓ ల తొలగించిన తర్వాత గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. ప్రభుత్వం నిర్ణయంతో తిరిగి గాడిలో పడనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా అధికారులు వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు.

# రెవెన్యూ సమస్యలను జాప్యం చేయకుండా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 24:**

ప్రజలకు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందించాలని, రెవెన్యూ సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలో స్థానిక ఆర్డీవో కార్యాలయాన్ని ఆమె సందర్శించి, ఆర్డీవో, కార్యాలయ సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్షించి మాట్లాడారు. ప్రజావాణి ఫిర్యాదులు ,అలాగే భూసేకరణకు సంబంధించిన వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ పరిధిలో ఆయా అంశాల వారిగా పెండింగ్ లో ఉన్న పనులు, వాటి పరిష్కారానికి సంబంధించి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ప్రత్యేక ఓటర్, ఓటర్ జాబితా సవరణ, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఆర్డిఒ ఎస్. రమణారెడ్డి, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

# యాదాద్రిలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేసుకుని రాత్రి వేళల్లో పట్టణ కేంద్రాలకు దర్జాగా అక్రమ రవాణా చేస్తున్నా అటు వైపు దృష్టి సారించే నాథుడే కరువయ్యారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం సమీపంలో మైలారంగూడెం, మల్లాపురం, సైదాపురం, ధర్మారెడ్డిగూడెం, మాసాయిపేట గ్రామాల్లోని కొంతమంది ట్రాక్టర్ యజమానులు సైదాపురం, మాసాయికుంట బిక్కేరువాగు నుంచి జోరుగా ఇసుకను అక్రమంగా తరలిస్తూ కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నా స్థానిక అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు రాజాపేట, గుండాల, వలిగొండ, మోత్కూరు, అడ్డగూడూరు ఆలేరు, మోటకొండూరు మండలాలకు సమీపం నుంచి ప్రవహిస్తున్న బిక్కేరు వాగు నుంచి ఇసుకను తరలించేందుకు ఇసుక మాఫియా అధికారులను మచ్చిక చేసుకుని రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా రహస్య ప్రాంతాల్లో కుప్పలుగా డంప్‌లుగా పోసుకుని మూడవ కంటికి తెలియకుండా రాజధానికి ప్రత్యేక వాహనాల్లో తరలిస్తున్నారనే ఆరోపణలు సైతం లేకపోలేదు. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో ఇసుక మార్కెట్‌లో డిమాండ్ రోజురోజుకు పెరిగిపోతుండడంతో ఈ ప్రాంతంలో గల బిక్కేరువాగులోని ఇసుక తరలింపులపై కన్నేస్తున్నారు. వాగుల్లో ఇసుక తీయలేని వాతావరణం చోటుచేసుకుంటే బిక్కేరు వాగుకు సమీపం నుంచే ట్రాక్టర్ల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా తరలించి నీటితో మట్టిని జల్లెడ పడుతూ కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. సహజ వనరులను కరగ దీస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వానికి చెందాల్సిన రాయల్టీని ఎగవేస్తున్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించకపోతుండడం పట్ల అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. యాదగిరిగుట్ట మండలంలో కృత్రిమ ఇసుక తయారు చేస్తూ నిత్యం భువనగిరి జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్న తమ దృష్టికి ఇసుక అక్రమ రవాణా జరగడం లేదంటూ సంబంధిత అధికారులు దాటవేసే ధోరణి అవలంభిస్తుండడంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. ఇప్పటికే వరుణ ముఖం చాటేయ్యడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి అన్నమో రామచంద్రా అంటున్న అన్నదాతలకు బాసటగా నిలవాల్సిన అధికార యంత్రాంగమే కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ ఖనిజ సంపదను తరలిస్తున్నా అక్రమార్కులపై కొరడా ఝులిపించడానికి అడుగులు ముందుకు వేయడం లేకపోతుండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మట్టి దుబ్బ నుంచి కృత్రిమ ఇసుకను తయారు చేసి రవాణా చేస్తున్న ఇసుకతో భవనాలు కడితే పెను ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నా ఇసుక ఫిల్టర్లపై సంబంధిత అధికారులు కొరడా ఝులిపించకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా వాస్తవంగా ఎటువంటి కాంట్రాక్ట్ అభివృద్ధి పనులు చేపట్టాలన్నా సంబంధిత కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి రాయల్టీ ఫీజులను చెల్లించి తహసిల్దార్ కార్యాలయాల నుంచి అనుమతి పొందాల్సి ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా క్షేత్రస్థాయిలోని అధికారులను మజ్జిక చేసుకుని అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జిల్లాలో యద్దేశ్చగా కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టడంతో పాటు కృత్రిమ ఇసుక తయారు చేస్తున్న ఇసుక ఫిల్టర్ల మాఫియా గ్యాంగ్‌పై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

సమర్థవంతమైన సేవలను అందియాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి యస్.ఐలను అడిగి తెలుసుకున్నారు. రెసెప్షన్ మేనేజ్మెంట్, లాకప్, యస్.హెచ్.ఓ రూమ్, రైటర్ రూమ్ లను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాలలో సిసిటీవి ల ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకొని నియంత్రించాలని అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి, సి.ఐ నాగరాజు, యస్.ఐ ధర్మా ,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**రాజకీయాలకు అతీతంగా లబ్దిదారుల ఎంపిక జరగాలి**

**ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**

**మోతె, డిసెంబర్ 24, ప్రభాతవార్త:**

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.మంగళవారం మోతె మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకోసం ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే వేగవంతం చేసి ఇల్లులేని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులఎంపిక రాజకీయాలకు అతీతంగా చేయాలన్నారు.ఇందిరమ్మ కమిటీలద్వారా ఎంపిక చేసే విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.నియోజకవర్గానికి 3500 ఇస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని అవి ఏమూలకు సరిపోవని, నియోజకవర్గానికి 10వేల ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు నేటికీ బిల్లులు రాలేదని,ప్రభుత్వం వెంటనే వాటికికూడా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటి స్థలం లేని ప్రజలు ఎక్కువగా ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇంటి స్థలం లేని పేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు.రేషన్ కార్డులు లేక గత పది సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,

ప్రభుత్వం కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందితప్ప సంవత్సరాలుగా ఒక్కరికికూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపానపోలేదని అన్నారు.తక్షణమే అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ,కాంపాటి శ్రీను,చర్లపల్లి మల్లయ్య,సోమగాని మల్లయ్య, బానోతు లచ్చిరాం,దోసపాటి శ్రీను, జంపాల స్వరాజ్యం,బి.వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 24:*



ప్రమాద శాత్తువు ఇల్లు షాట్ సర్క్యూట్ కి గురి అయినా మండల కేంద్రానికి చెందిన పెదమాము సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డిమండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన పెదమాము సైదులు పెదమాము ప్రశాంత్ కుటుంబ సభ్యులు రోజువారీ కూలి పనులకు నిమిత్తం వెళ్ళాగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కి గురై ఇంట్లోని సామాగ్రి ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధం అవ్వగా ప్రమాదంలో సుమారుగా 2లక్షల ఆస్తి నష్టం జరిగిందని విషయాన్ని లింగాల వరప్రసాద్ ద్వారా తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారుఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,నితిన్, సత్యనారాయణ, గజ్జల నాగార్జున రెడ్డి మరియు తిరుమలగిరి సాగర్ మండల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చింతలపాలెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 24:*



మండల పరిధిలోని చింతలపాలెం లో మంగళవారం ఆరోగ్య ఉప ప్రాథమిక కేంద్రం లో డాక్టర్ స్టెఫీ, తివిలీ ప్రమీల ఆధ్యర్వంలో ఘనంగా క్రిస్మస్ వేడుకులు నిర్వహించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ సంధర్బంగా వేడుక కు మాజీ యువజన నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరా వత్ముని నాయక్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభువైన యేసు క్రీస్తు గొప్ప దేవుడని కొనియాడారు.ఈ సంధర్బంగా పేద మహిళలకు, ఆశా వర్కర్స్ కు డాక్టర్, తివిలీ సొంత ఖర్చులతో చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కొండల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు మల్లికార్జున్ ఆశా వర్కర్స్ విజయ, సంపూర్ణ వెన్నెల, జయ కాశీ రాము, అంగన్ వాడీ టీచర్ జయమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ జోసెఫ్ జోసెఫ్ హైస్కూల్లో పేదలకు దుప్పట్ల పంపిణీ

*నాగార్జునసాగర్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక కాలనీలో ఉన్న పేదలకు స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాల జే ఎమ్ జే సిస్టర్ల ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం దుప్పట్లను పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు . అంతకు ముందు సెమీ క్రిస్మస్ వేడుకలను పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించిన అనంతరం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆర్థిక స్తోమత లేని పేదలకు ఈ దుప్పట్లతో పాటు పండ్లు, కేకులను పంచిపెట్టడం జరిగిందని ఆ తర్వాత వారికి క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఆనందపరిచామని అన్నారు. సేవా దృక్పథంతో తమను ఆదరించిన పాఠశాల యాజమాన్యానికి ,ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ మత్తిన, సిస్టర్ క్లార, సిస్టర్ ప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్లో శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా క్రిస్మస్ వేడుక

*నాగార్జునసాగర్ డిసెంబర్ 24 ప్రభాతవార్త*

నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక ఇండియన్ ప్రిన్సెస్ పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి జ్యాన్సెస్, డైరెక్టర్ రాయపూడి హృదయ రాజు కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అని విద్యార్థులందరు కలిసి మెలసి ఉండాలని అన్నారు.యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమని ఆయన అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులు నిలవాలని ఆయన కోరారు. ఆ తరువాత విద్యార్థుల నృత్యాలు, సరదా ఆటల పోటీలు నాటికలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హేమలత,పాస్టర్ రమేష్,ఉపాధ్యాయులు ఉపేంద్ర, వరలక్ష్మి ,సుజాత, రాధ, అరుణ, ఝాన్సీ,ఇందిర, అనూష ఉష రూతు, హసీనా,రోజా రాణి, తదితరులు పాల్గొన్నారు

## అన్ని వర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే జై వీర్

**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 24:** రాష్ట్రంలో అన్ని వర్గాల శ్రేయస్సు



కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ పండగకు ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. గతంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. హాలియాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులు ఆనందోత్సవాలతో పండుగను జరుపుకోవాలని కోరారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 66 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి హాలియా, నిడమనూరు మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, తహసిల్దార్ రఘు, హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, వెంపటి శ్రీనివాస్, ధనావత్ భాస్కర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పాస్టర్లు ఎలీషా రావు, చెర్రీ, సూర్యనారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 24:** నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆరు మండలాల పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. మంగళవారం హాలియాలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ నియోజకవర్గంలో నూతన సబ్ స్టేషన్ లు, డ్యామేజ్ లైన్లు, నూతన డిటిఆర్ లు, ఏజిఎల్ కనెక్షన్లు, ఇంకా గ్రామాలలో ఉన్న విద్యుత్ సమస్యలన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ద్వారా 16 కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ బడ్జెట్ తో నియోజకవర్గంలో ఉన్న విద్యుత్ సమస్యలకు తక్షణమే పనులను చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఇంకా ఏమైనా విద్య సమస్యలు ఉంటే త్వరగా అంచనాలు తయారు చేసి ఇవ్వాలని అధికారులకు తెలియజేశారు.కార్యక్రమంలో ఏడి తిరుపతయ్య, ఏఈలు ధనరాజ్ కుమార్, శరత్, తాసయ్య, శేఖర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పిడిఎస్ బియ్యం పట్టివేత

*మర్రిగూడ,డిసెంబర్24,ప్రభాతవార్త:*

మర్రిగూడ,కమ్మగూడెం గ్రామ శివారులలో గల రైస్ మిల్లులపై రైడ్ నిర్వహించి పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం రైస్‌మిల్లుల్లో చేపట్టిన తనిఖీల్లో మర్రిగూడ రైస్‌మిల్లులో మిల్లు యజమాని రవివద్ద సుమారు 24 క్వింటళ్లు,కమ్మగూడెం గ్రామ శివారులోగల రైస్ మిల్లు యజమాని మిరియాల విజయ్ కుమార్ వద్ద సుమారు 7 క్వింటాళ్ల ఉన్న పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### భార్య హంతకురాలంటూ ఫిర్యాదు





**డిండి, డిసెంబర్ 24, ప్రభాతవార్త** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమవ్వడం డిండి మండలంలో సంచలనం సృష్టించింది. ఇందుకు సంబంధించి డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, డిండి సబ్ ఇన్స్పెక్టర్ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి మండలంలోని దేవత్ పల్లి తండాకు చెందిన రమావత్ కుమార్ (27) అనుమానాస్పద స్థితిలో అతని వ్యవసాయ పొలంలోని వేప చెట్టుకు చీరతో ఉరివేయబడ్డాడు. ఇది గమనించిన స్థానికులు, కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. తన కుమారుని హత్యకు కోడలు రమావత్ లక్ష్మి తో పాటు మరి కొంత మంది కలిసి హత్య చేశారని మృతుని తల్లి రమావత్ సుఖీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్, సబ్ ఇన్స్పెక్టర్ రాజు వెల్లడించారు.

## బ్రహ్మంగారి గుడి ప్రారంభోత్సవం సందర్భంగా అన్నదానం

*పెద్దవూర, డిసెంబర్ 24 ప్రభాతవార్త:*



మండలంలోని తుంగతుర్తి గ్రామంలో ఈనెల 23 నుండి 25 వరకు జరుగుతున్న శ్రీ శ్రీ గోవింద సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహా ప్రతిష్ట నంది విగ్రహా ధ్వజస్థంభ ప్రతిష్టలో భాగంగా మంగళవారం గ్రామంలోని దేవాలయం ముందు సుమారు 1500మంది భక్తులకు పూజారులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం 25వ తేదీ నాడు విగ్రహా ప్రతష్టతో ముగుస్తుందని కమిటీ తెలిపారు.

### నేడు తుంగతుర్తిలో శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట



మండలంలోని తుంగుతుర్తి గ్రామంలో నేడు శ్రీశ్రీశ్రీ గోవిందమాల సమేత వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట ధ్వజస_ంభం నంది విగ్ర ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పలు గ్రామాల భక్తులు ప్రతిష్ట కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని దేవస్థాన కమిటీ ఆహ్వానించింది.

# రైతు బంధు నిధులు వెంటనే విడుదల చెయ్యాలి

నడిగూడెం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

నడిగూడెం :రైతు బందు నిధులు తక్షణమే విడుదల చెయ్యాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశానికి ఎస్కె మస్తాన్ అధ్యక్ష వహించగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి రబీ, ఖరీఫ్ పంటలకి ఈ ప్రభుత్వము రైతు బంధుస్తానని చెప్పి ఇవ్వకపోవడం వలన రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకి తెచ్చి ఎరువులు కొనడం తో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందని అన్నారు. వెంటనే రైతాంగానికి ఖరీఫ్ కి రబీ కి సంబంధించిన రైతుబంధునిధులు వెంటనే విడుదల చెయ్యాలని అంతేకాక కేంద్ర ప్రభుత్వం లో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎరువుల కట్టకి 300 పెంచినది అని పెస్టిసైడ్ కూడా విపరీతమైన రేట్లు పెంచిందని అన్నారు. సబ్సిడీ కూడా ఎత్తివేయడం జరుగుతుందని రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో చేస్తున్న పాదయాత్ర పై భాష్ప వాయువు నీటి ఫింగర్ తో దాడి చేయడం జరిగిందని అన్నారు.



జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజ నేయులు, కొరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కాసాని కిషోర్, సంపత్ పిచ్చయ్య, మల్లెల ఎంకన్న కేశగాని భద్రయ్య, మాతంగి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాతవారినే కొనసాగించాలి

నడిగూడెం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఎత్తిపోతల పథకంలో లిఫ్ట్ లపై పని చేస్తున్న పాత ఉద్యోగస్తులను కొనసాగించాలని, వారికి మంత్రి ఉత్తమ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు ఆనంతుల ఆంజనేయులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ ను కోరారు.మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో పనిచేస్తూ లిఫ్ట్ నే నమ్ముకుని జీవిస్తున్న ఉద్యోగులను తొలగించటం సోషనీయమని అన్నారు. పాతవారిని తొలగించకుండా సిబ్బందిని పెంచుకొని కొత్తగా కొత్తవారిని నియామకం చేయాలన్నారు. పాతవారిని తీసివేయటంతో లిఫ్టుల నిర్వహణలో పాత కొత్త వారి మధ్య ఘర్షణలు జరుగుతున్నాయని దీనివలన రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.పాతవారి శ్రమను గుర్తించాలని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో భూగర్భ జలాలను పెంచేం దుకు ప్రాజెక్టుల నిర్మాణాలకు అధిక ప్రాధానమిచ్చారన్నారు. విలేకరుల సమావేశంలో నడిగూడెం, బృందావనపురం. గ్రామ శాఖల అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్ బిఆర్ఎస్ నాయకులు బొల్లం శ్రీను,మేకల గంగరాజు,గుండు శ్రీను, మైనార్టీ నాయకులు షేక్ జలీల్, బడే సాహెబ్,దున్న రవి,షేక్ గౌస్,తంగేళ్ల లింగయ్య, శ్రీరాముల శేషు,బడుగుల వెంకటేష్ గంటెపంగు వీరబాబు, దున్న సురేష్, శ్రీరాముల వీరస్వామి,బీరవెల్లి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేని పూర్తి చేయాలి

తహసిల్దార్ ఆంజనేయులు

**మునగల డిసెంబర్ 24 ప్రభాతవార్త** మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సిబ్బంది నిర్ణీత సమయంలో పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు, మంగళవారం మండల పరిధిలోని గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి , బరాకత్ గూడెం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ తో కలిసి పరిశీలించిన. అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నేటి వరకు 46 సర్వే పూర్తి అయినదని



54 శాతం సర్వే పూర్తి చేయవలసి ఉన్నందున సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయాల్సినదిగా ఆదేశించారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్వేత, వీరారెడ్డి, జావేద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లో హైదరాబాదు నగరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి కి చెందిన జాస్తి రైతు సేవా కేంద్రం. నిర్వాహకులు. జాస్తి సురేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ బాచుపల్లి గ్రామానికి చెందిన వాటర్ సప్లై వ్యాపారస్తులు. కరివేద చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో. బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడు యల్ పి శ్రీను. ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ వేమూరి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యంతోనే ఉపాధి మంత్రి సీతక్క

ఏటూరునాగారం:డిసెంబర్ 24 ప్రభాతవార్త



మహిళలకు నైపుణ్యంతోనే ఉపాధి లభిస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఎస్బీఐ ఆర్ఎస్ఈటీఐ ద్వారా మగ్గం కుట్టుశిక్షణ నేర్చుకున్న 65 మంది మహిళలకు సర్టిఫికెట్లను మంత్రి చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికి పరిమితం కాకుండా వారిలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఉపాది పొందాలన్నారు. సాయిబాబా ఆలయం వారు ఉచిత శిక్షణకు సహకరించడం అభినందనీయమన్నారు. ఉచిత శిక్షణలను, ప్రభుత్వం ఇచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆలయ ఆధ్వర్యంలో మంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాస రవి, పరికి కిషోర్‌కుమార్, రజిత, సజన, సరిత, ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు. సాయిబాబా ఆలయంలో సర్టిఫికెట్లను అందజేసిన మంత్రి సీతక్క, మహిళలు

## కోదాడ వార్త



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలి

కోదాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగ్బందీగా నిర్వహించాలని, నిర్దీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేని అదనపు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వే కి వెళ్ళినప్పుడు లబ్ధిదారులను వారికి సంబందించిన ఖాళీ స్థలం వివరాలను తెలుసుకొని ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్, మేనేజర్ రాబిన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

నడిగూడెం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

నేడు క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు చర్చిలు ముస్తాబ్ అయ్యాయి. క్రైస్తవులు అత్యంత ఘనంగా భక్తశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను జరుపుకోనున్నారు. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, వల్లపురం, రామచంద్రపురం, రామాపురం, చాకిరాల తదితర గ్రామాలలో చర్చిలను క్రైస్తవులు ఆకర్షనీయంగా అలంకరించారు. మంగళవారం చర్చిలలో ప్రార్థనలు చేయడం ప్రారంభించారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. ఆనందోత్సాహాలతో వేడుకలను జరుపుకోనున్నారు.

# జర్నలిస్ట్ గాంధీ తండ్రి మృతి బాధాకరం

కోదాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



:కోదాడ పట్టణానికి చెందిన ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పుల్లయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం గాంధీ కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,గౌరవ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, గంధం రాము, వాసు,పడిశాలనాగరాజు, తోళ్ల గురునాథం, ఎస్కె సుభాని తదితరులు పాల్గొన్నారు

# యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా ఆంజనేయులు

**మల్యాల, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కంపెనీ అధ్యక్షునిగా మల్యాల మండల కేంద్రానికి చెందిన గాండ్ల ఆంజనేయులు ఎన్నికయ్యారు, ఇప్పటికే అధ్యక్ష పదవిలో కొన సాగుతున్న ఆంజనేయులు వరంగల్లో జరిగిన యూనియన్ ఐదవ మహా సభల్లో రెండోసారి ఆంజ నేయులుకి అవకాశం దక్కింది, ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంజనేయులు పేర్కొన్నారు

## క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

*దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 24:*



క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని క్రైస్తవులందరికీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు తద్వారా మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని ఆయన తెలిపారు.

## ప్రేమ త్యాగాలకు ప్రతీక ఏసు క్రీస్తు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త*



ప్రేమ త్యాగాలకు, సేవా తత్పరతకు ప్రతీక ఏసు క్రీస్తు, ఆయన చూసిన మార్గంలో ప్రతి ఒక్కరూ సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తెరికి బాధ్యాతా యుతంగా ప్రేమానుగాలతో మెలగాలని నార్కట్‌పల్లి తహశీల్దార్ ఎల్. వెంకటేశ్వర్ రావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గం మరియు మండలంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని జీసస్ సాల్వేషన్ మినిస్ట్రీ హోమ్, అబ్రహం చర్చ్‌లలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ సంబరాలకు ఆయన అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఐ తరుణ్, మండల పాస్టర్ల అధ్యక్షుడు జయరాజ్, తొండల్‌వాయి గ్రామ పాస్టర్ సైదులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త*




పూర్తి పరిపక్వతతో డిగ్రీలోకి అడుగిడే విద్యార్థులకు – ఉన్నత విద్య పట్ల మక్కువ, నూతన ఆవిష్కరణలపై అవగాహన , ఉత్సుకతకు పునాది దిశగా ఉన్నత విద్యను పూర్తి విదా ్యప్రమాణాలతో అందించాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. మంగళ వారం విశ్వవిద్యాలయం ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో ఎంజియు పరిధిలోని డిగ్రీ , పీజి కళాశాలల ప్రిన్సిపాళ్ళతో డిగ్రీ, పిజి విద్యా స్థితిగతులు, సవాళ్ళపై నిర్వ హించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు. కళాశాలలో హాజరు నియమాన్ని ఖచ్చితంగా పాటించాలని, విద్యా ప్రమాణా లను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంతో, విలువలతో కూడిన మానవ వనరుల అభివృద్ధికి భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, ఓఎస్డీ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా॥ప్రశాంతి, రామ్ చందర్, సరిత, అరుణప్రియ, సుధారాణి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళు అధికారులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**చొప్పదండి ప్రభాతవార్త** టీ బి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డిటిసి ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు ఈ మేరకు పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టీ బి నిర్మూలనపై 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు ఈ సందర్భంగా వ్యాధికి సంబంధించిన లక్షణాలను నివారణ చర్యలను ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన ఆసుపత్రి సి హెచ్ ఓ వెంకటస్వామి నోడల్ సూపర్వైజర్ జాకీర్ పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*కొండమల్లేపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :*



విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి వారికి బోధన జరిపే స్వపరిపాలనా దినోత్సవాన్ని మండల కేంద్రంలోని సంస్క ృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్క ృతి పాఠశాల కరస్పాండెంట్ కట్ట శిరీష రెడ్డి కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకట్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ సహచర విద్యార్థులందరికీ చక్కగా పాఠాలు బోధించారు ఉపాధ్యాయులుగా తమ అనుభవాలను పంచు కున్నారు ముఖ్యమంత్రిగా, వివిధ శాఖల మంత్రులుగా, జిల్లా కలెక్టర్ గా, ఎస్పీగా, డీఈఓగా, ఎంఈవోగా, డాక్టర్స్ గా వివిధ నాయకుల అధికారుల వేషధారణలలో, అన్ని సబ్జెక్టుల మాస్టార్స్ టీచర్స్ వేషధారణలో విద్యార్థులు బాగా ఆకట్టుకున్నారు అనంతరం సంస్క ృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పలు సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్క ృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అన్న చాచా నెహ్రూ బాటలో విద్యార్థులు నడవాలని విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కళలను సాకారం చేసే దిశగా చదువుకుని మంచి ప్రభుత్వ కొలువులను పొంది దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని తోటి వారికి ఎప్పుడూ సహాయం చేస్తూ ఉండాలని ఇతరులను గౌరవించాలని అబద్ధం మోసం దొంగతనం లాంటివి ఎప్పటికీ చేయకూడదని ఎన్ని ఇబ్బందులు ఎంత బాధగా ఉన్నా నిజం మాట్లాడాలని మీరందరూ బాగా చదువుకుని దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు పాఠాలు నేర్పిన గురువులు గర్వపడే విధంగా ఉండాలని పేదరికం ఉన్నప్పటికీ నిజాయితీగా ఉండాలని సమాజాన్ని గౌరవించాలని రాజ్యాంగపరంగా జీవించా లని విద్యార్థులందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని తెలిపారు అనంతరం విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సహకరించిన వారందరికీ ధన్యవాదాలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ, అర్చక బృందం,ఆంజనేయ స్వామి మాలాధరులు, గ్రామస్థుల సహాయ సహకారాలతో ఆలయ ఆవరణలో శ్రీశ్రీ హనుమద్గా యత్రి హోమ మహోత్సవంను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడానికి ఆర్థికంగా , హార్దికంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు గురుస్వామి నడింపల్లి శ్రవణ్ కుమార్.గత కొద్ది రోజులుగా వివాదాలతో తీవ్ర మన స్థాపానికి గురైనా, అధికారులు తమ అభ్యర్థనను తిరస్కరించగా, స్వాములు నిరసనలు తెలిపినా పట్టించుకోకపోవడం కొంతమేరకు ఇబ్బందులు కలిగినా పోలీస్ శాఖ సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్‌లు పూజాది కార్య క్రమాలకు బందోబస్తు ఏర్పాటు చేసి వార్షికోత్సవాలను శాంతియుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టినందుకు గాను ఆ శాఖ వారికి అదే విధంగా జరుగుతున్న విషయాలను ప్రజలకు తెలిపడానికి కృషి చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమ నిర్వహణకు ఎన్‌పిఎస్ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి భక్తులకు భగవంతుని కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటున్నాని అన్నారు.

## ఘనంగా హనుమద్గాయత్రి యజ్ఞం

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని నెమ్మాని గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీశ్రీ హనుమద్గాయత్రి యజ్ఞం ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ, సహాయార్చకులు ఉత్తరపల్లి నరసింహ్మా చార్యులు, గురుస్వాములు గంట్ల యాదగిరిరెడ్డి, బానాల వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు.కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్ష కంకణాల ధారణ, నవగ్రహ మండపం,శ్రీఆంజనేయస్వామి సింధూర పంచామృతాభిషేకములు, నూతన పట్టువస్త్రాలంకరణ, శతనామావళి పూజ, శ్రీ హనుమద్గాయత్రి యజ్ఞం ను నిర్వహించారు.అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో అర్చకులు గుండెపూడి కార్తీక్ శర్మ, ఉత్తరపల్లి మణికంఠాచార్యులు, లక్ష్మయ్య స్వామి, వంశీధర్ రెడ్డి, వెంకటేశ్, కుడిమాల చిరంజీవి, జానకి రాములు, పాక నర్సింహ్మా, అలుగుబెల్లి మదన్ రెడ్డి, మల్లె బోయిన వెంకటేశ్వర్లు, జువ్విగూడెం మాండ్ర నార్కట్‌పల్లి తొండల్‌వాయి గ్రామలకు చెందిన ఆంజనేయ స్వామి మాలాధరులు, కంచోజు సత్యనారాయణ చారి భజన బృందం , గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేంద్రీయ విధానాలపై రైతులకు అవగాహన

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవ గాహన కల్పించి వారిని ఆదిశగా ప్రేరేపిస్తున్న దేశ్పాండే ఫౌండేషన్ ఆధ్వర్యం లో చేపడుతున్న వివిధ కార ్యరకమాలపై మంగళవారం మండలం లోని చౌటబావి గ్రామంలో నల్లగొండ క్లస్టర్ ఐఎన్‌టిఎల్ 18 పియు కార్య క్రమంలో భాగంగా ఫీల్డ్ డేస్ మీటింగ్ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా వర్మి కంపోస్టు తయారీ దాని ఉపయోగాలు, బయోచార్ ఉప యోగాలు, అధిక సాంద్రత , పత్తి గురించి, కాటన్ టర్మినేషన్ , మహిళా సాధికారత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బిసిఐ రైతులు, కూలీలు, మహిళలు, ఎఫ్ఎఫ్ మామిడి నాగయ్య, జాగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు 'ఆసరా'గా దుప్పట్ల పంపిణీ

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న అనాధ వృద్ధులకు ఆసరాగా ఆసరా స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు మాజి డిఈఓ గద్దపాటి సరోజిని. మంగళ వారం వారి వివాహావార్షికోత్సవం సందర్భంగా ఆమె భర్త కీ॥శే నర్సింగ్ రావు జ్ఞాపకార్థం అనాధ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కఊ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని, గ్రామాలలో యువకులు స్వచ్ఛందంగా సంఘాలుగా ఏర్పడి గ్రామాభివృద్ధికి వివిధ కార్య క్రమాలను చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో మండల మైనార్టీ సీనియర్ నాయకులు ఎండీ.సర్వర్ అలీ , ఎస్.కె.మాలిక్ బాబా, బొబ్బలి లవకుమార్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**...మత సామరస్యానికి ప్రతీక మన భారత దేశం**

**...ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా.కోడి శ్రీనివాసులు**

**నాంపల్లి,డిసెంబర్24,ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక మన భారత దేశం అని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శాంతాక్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు కేక్ కట్‌చేసి చాక్లెట్లను విద్యార్థులకు పంచారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనం అని,ఇక్కడ అన్ని మతాల ప్రజలు కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో కలిసిమెలిసి ఉంటారని అందుకే ప్రపంచదేశాలన్ని భారత దేశాన్ని ,భారతీయులను గౌరవిస్తారన్నారు.ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు.దేవుని స్మరిస్తూ ప్రేమను పంచడంద్వారా శాంతి, సోదరభావం పెంపొందుతుందన్నారు.ఏసు క్రీస్తు చూపిన శాంతిమార్గాన్ని మానవాళి అనుసరించాలని ఇతరులపట్ల ప్రేమ, దయ, కరుణ, దానగుణం,సామరస్య విలువలు కలిగి ఉండాలని అన్నారు.క్రిస్మస్ తాత



వేషధారణలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు,చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం అమలు చేయాలి

**పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి పని భారం తగ్గించాలి**

**ఇన్సూరెన్స్, రిటైర్మెంట్, ప్రమోషన్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్**



**దేవరకొండ, ప్రభాతవార్త, డిసెంబర్ 24:** కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రూ. 18 వేల వేతనం అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని, ఇన్సూరెన్స్, రిటైర్మెంట్, ప్రమోషన్స్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున నిర్వహిస్తున్న బస్సు జాత సందర్భంగా మంగళవారం దేవరకొండకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు, సిఐటియు నాయకులు పట్టణంలో స్థానిక టీటీడీ కళ్యాణ మండపం వద్ద బతుకమ్మలు, బోనాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిర్వహించిన సభ లో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కన్నా ముందు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేస్తామని హామీ ఇచ్చి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి ,అధికారుల దృష్టికి సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని ఈ పరిస్థితులలో ఈ నెల 15 నుండి 31 వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఆశా వర్కర్లను చైతన్యం చేస్తూ పర్యటిస్తున్నామని 31వ తేదీ లోపు ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించని యెడల భవిష్యత్తు కాలంలో నిరవధిక సమ్మెకు కూడా సిద్ధమవుతామని వారన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆశా వర్కర్లు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని అయినప్పటికీ చాలీచాలని వేతనంతో తమ జీవితాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పనిని బట్టి పారితోషికం వలన అనేకమంది ఆశా వర్కర్లు వెట్టి చాకిరి చేయాల్సి వస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కనీస వేతనం అమలు చేస్తామని ఆశా వర్కర్లను మోసం చేసిందని ఈ సందర్భంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు చంద్ర మోహన్, జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. మహేశ్వరి, టి. వెంకటమ్మ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య , సిఐటియు నాయకులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు,

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

*పెద్దవూర, డిసెంబర్24 ప్రభాతవార్త:*



పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహం భారం కాకూడదు అనే ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టిన పథకం చెక్కులను అర్హులైన వారికి అందజేశారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పెద్దవూర మండల పార్టీ అధ్యక్షుడు పబ్బు గిరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డంపల్లి వినయ్ రెడ్డి, గడ్డంపల్లి రవీందర్ రెడ్డి, హాలియా మార్కెట్ డైరెక్టర్ లక్ష్మయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు మునిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, మాజీ సర్పంచ్ శంకర్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి కాంసాని కృష్ణయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని పరడ గ్రామానికి చెందిన దండెంపెల్లి శివ గౌడ్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, కొమ్మనబోయిన సైదులు యాదవ్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కత్తుల శంకర్, దండపల్లి వెంకన్న గౌడ్, ఐతగోని సైదులుగౌడ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు
వార్త

## గాంధీజీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

*చండూరు,డిసెంబర్24,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజీ విద్యాసంస్థలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.శాంతాక్లాజ్ వేషధారణలో ఉన్న విద్యార్థులు కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంచారు.ఈ సందర్భంగా డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు.దేవుని స్మరిస్తూ ప్రేమను పంచడం ద్వారా శాంతి, సోదర భావం పెంపొందుతుందన్నారు.ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని మానవాళి అనుసరించాలని,ఇతరుల పట్ల ప్రేమ,దయ,కరుణ,సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు.క్రిస్మస్ తాత వేషధారణలో ఉన్న విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదర సోదరీ మణులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

**సిపిఎం నేత తుమ్మల వీరారెడ్డి**



**కట్టంగూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యల పైన దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కట్టంగూరు మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సమన్యాయం జరగాలని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సంస్కృతి రంగాలలో జాతి నిర్మాణం కోసం పాటుపడిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర మంత్రి అమిత్ షా అవహేళనగా మాట్లాడడం యావత్ దేశ ప్రజలందరినీ అవమానపరచడమేనని వీరారెడ్డి అన్నారు. . గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి అమిత్ షాను మంత్రి పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ద్వారా సర్వహక్కులు కల్పించి సమానత్వం కోసం కృషిచేసిన అంబేద్కర్ను ప్రజలు దైవంగా భావిస్తున్నారని అన్నారు. అలాంటి మహనీయుని పట్ల అమీషా చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, మురారి మోహన్, ఇటుకల సురేందర్, కట్ట భక్కయ్య, జలరమేష్, ఉట్కూరు యాదయ్య, కొండూరి సత్తయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, గడగొజు రవీంద్రచారి, ఉట్కూరు సుజాత, చిలుకూరు సైదులు, జాల ఆంజనేయులు పాల్గొన్నారు.

# పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి

## చిట్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్





*చిట్యాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

పోలీసులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలను అందియాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి యస్.ఐలను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, లాకప్, యస్.హెచ్.ఓ రూమ్, రైటర్ రూమ్ లను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాలలో సిసిటీవి ల ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి గారి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి, సి.ఐ నాగరాజు, యస్.ఐ ధర్మా ,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పేదలకు సీఎం సహాయనిధితో భరోసా

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** పేదలందరికీ సీఎం సహాయనిధితో భరోసా కల్పిస్తున్నట్లు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మర్రి అబ్బయ్య, లింగాల లింగమ్మలు ఇటీవల అనారోగ్యానికి గురై వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ప్రభుత్వం నుంచి అబ్బయ్యకు రూ. 28,500 లింగమ్మకు రూ.15వేలు మంజూరు కావడంతో మంగళవారం అందుకు సంబంధించిన చెక్కులను చైర్మన్ ఆగ్రామంలోని తన స్వ గృహం లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఆరోగ్యశ్రీ అందని వారందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూత నందిస్తామని తెలిపారు. పేదలు వైద్యానికి డబ్బులు లేవని ఇబ్బందులు పడొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు



చెరుకు సైదులు, నాయకులు పాకాల దినేష్, కురుపాటి లింగయ్య, గుత్తా రవీందర్ రెడ్డి, మేడబోయిన శ్రీనివాస్, పోలగోని శంకర్, ఊడుగు పాండు, వేముల లింగయ్య, లింగాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నేర్చుకునే తపన పెంచాలి

### విద్యార్థినికి ల్యాప్ టాప్ బహుకరణ

### ఎస్వీఎం పాఠశాల కరస్పాండెంట్ తాటి సోమలింగం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థిలో చిన్నప్పటి నుంచే నేర్చుకునే తపన ఉండాలని, పిల్లలను టీచర్లు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సౌమ్య విద్యామందిర్ (ఎస్వీఎం) పాఠశాలల కరస్పాండెంట్ తాటి సోమలింగం సూచించారు. చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన యాకారి ఉమారాణి యాదయ్య దంపతుల కుమార్తె యాకారి భావన ఎంబీఏ కోర్సులో చేరేందుకుగానూ గతేడాది ప్రభుత్వం నిర్వహించిన క్యాట్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కాశీపూర్ కుందేశ్వరి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం)లో సీటు సాధించి విద్యనభ్యసిస్తుంది. కానీ విద్యార్థిని ఉన్నత చదువుకు అవసరమైన ల్యాప్ టాప్ ను కొనుగోలు చేసేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన తన సొంత డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసిన ల్యాప్ టాప్ ను మంగళవారం ఏపూర్ గ్రామంలోని తమ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినికి బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపట్ల మక్కువతో చదివి లక్ష్యాలను సాధించడంతోపాటు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడిగె రవీందర్, సిలివేరు నరేష్, కోనేటి యాదగిరి, ఉమ్మెంతల ఉమాశంకర్, రమేష్, జావేద్, మమత, కవిత, బండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :*



దశాబ్దాలుగా మూసీ నదిపై నిర్మాణంలో ఉన్న ధర్మారెడ్డిపల్లి కాలువ పూర్తి చేయడానికి రూ. 123.98 కోట్లు, పిలాయిపల్లి కాలువ పునరుద్ధరణకు రూ. 86.22 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి ఆపార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం పాలాభిషేకం చేశారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలకు నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్న మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పట్ల జనార్ధన్, పార్టీ నాయకులు జన్నపాల శ్రీను, ఉయ్యాల నరేష్, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, నడింపల్లి గోపాల్, మేడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి పరామర్శ

*చిట్యాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపల్ తోని ఒకటో వార్డు శివనేనిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవునికి విశ్వనాథం అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పట్టణాధ్యక్షుడు ఎర్ర మాలింగం యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేవనక పెద్దలు, రుద్రవరం సహదేవులు, లింగస్వామి, రుద్రవరం వినయ్, శంకర్, నవీన్, మధు, మస్తాన్ తదితరులున్నారు.

# బస్సు యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

*చిట్యాల, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



ఆశ వర్కర్ల సమస్త పరిష్కారం కోసం చేపట్టిన బస్సు యాత్ర కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మంగళవారం సిఐటియ జిల్లా కమిటీ సభ్యుడు జిట్టా నగేష్ ఆవిష్కరించారు. పెరిగిన ధర నగరం ఆశాలకు 18 వేల రూపాయల వేతనం అనే వాళ్ళని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు జయమ్మ, సైదమ్మ, సునీత, రేణుక, కవిత, విజయ, రజిత, పుష్ప, నిరజ, భాగ్య తదితరులున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్

*నకిరేకల్ ప్రభాతవార్త 24 డిసెంబర్*



ఈరోజు తాటికల్ రోడ్డు ఎస్సీ కాలనీ యూత్ కాంగ్రెస్ నాయకులు వంటేపాక నక్షత్ గారి కుమారుడి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మామిడికాయల నాగయ్య, నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంటేపాక యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు పందిరి సతీష్, చనగోని రాజశేఖర్, వంటేపాక సతీష్ ,చెరువల్లి సైదులు, దైద సురేష్, వంటేపాక జానీ, చనగోని నాగరాజు,నకిరేకంటి మధు, బట్టు చరణ్, సాయి, వినయ్, అర్జున్, శేఖర్, మురళి, సున్ను నవీన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మరియు చిట్యాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ

జిల్లా శరత్ చంద్ర పవార్

నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్ నివారణ చర్యలకు ప్రత్యేక కార్యాచరణ జిల్లా ఎస్పి.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి





నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 24

నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ మరియు చిట్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి యస్.ఐలను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి పలు రికార్డులను పరిశీలించి మాటా ్లడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ద వంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమ యాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసు కోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకొని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహ రించాలని, వారి ఫిర్యాదు లను స్వీకరించి జవాబు దారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియ జేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక కార్యా చరణ జిల్లా ఎస్పి నల్లగొండ జిల్లాలో ప్రజలకు ట్రాఫిక్ నియంత్రణ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ కొరకు నూతనంగా వచ్చిన వారిలో 22 మంది సిబ్బంది వీరిలో 5 గురు మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా కేటా యించడం జరిగిందనీ అన్నారు. వీరు పట్టణం లోని ప్రధాన కూడలిలో ప్రజలకు, వాహన దారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా విదులు నిర్వహించ నున్నారనీ తెలిపారు. నిన్ననే దురదృష్టవ శాత్తూ పట్టణంలోని హెవి వెహికిల్ క్రింద పడి ప్రమాదానికి గురై ఒక బాలుడు మరణించా డని, ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా పట్టణంలోకి హెవి వెహికిల్స్ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు కూడా పోలీస్ వారి సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగేటువంటి రోడ్ యాక్సిడెంట్లను నివారించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా వాహనదారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితా లతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చు కోకూడదని తెలియజేశారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలని మరియు హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ , రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని రోడ్డుపైన వాహా నాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ రాజు, చిట్యాల యస్.ఐ ధర్మా మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 15వ రోజు ఒంటి కాలు పైన నిలబడి నిరసన తెలిపిన ఉద్యోగ సంఘాలు


నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 24



సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె నల్గొండ జిల్లా కలెక్టర్ ముందు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 15 వ రోజు ఒంటి కాలిపైన నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురి కృష్ణ బొమ్మగానీ రాజు మాట్లాడుతూ గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగులం విధులు బంద్ చేసి సమ్మె కొనసాగిస్తూ వివిధ రూపాలలో నిరసన చేసినా మా యొక్క డిమాండ్ లను ప్రభుత్వం స్పందించి సమ్మె విరమించేలా చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి వివిధ ఉపాధ్యాయ సంఘాలు వివిధ సంఘాల మద్దతు తెలిపి వీరి యొక్క న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిశీలించి తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి కుర్షిత్ మియా ప్రధాన కార్యదర్శి వెంకులు ,ఏడుకొండలు, వెంకన్న, అంజయ్య, లక్ష్మయ్య, వీరస్వామి, వీరారెడ్డి ,బ్రహ్మాచారి, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్, టీఎస్ యుటిఎఫ్ చిట్యాల మండల అధ్యక్షుడు ఏ నాగయ్య, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి నాగమణి, ఉపాధ్యక్షులు సిహెచ్ అరుణ, రమాదేవి, వేదశ్రీ ,సంతోష్, జానకి, వరలక్ష్మి , వాయిస్ ఆఫ్ టీచర్స్ ప్రొఫెసర్ డాక్టర్ టి వెంకట రాజయ్య , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నగ్మా వేణు యాదవ్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గురి కృష్ణ, బొమ్మగాని రాజు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ క్రాంతికుమార్, కార్యదర్శి కంచర్ల మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ , మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజుల , ముఖ్య సలహాదారు నీలంబరి, స్పెషల్ ఆఫీసర్ వసంత, సావిత్రి, గౌరవ సలహా దారు కొండయ్య ,నాగయ్య , వెంకటకృష్ణ, గిరిధర్, శ్రీనివాసులు, మొహిజ్ ఖాన్, భిక్షమాచారి, చందపాక నాగరాజు,బంటు రవి పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త మండలములోని పలువురు కుటుంబాలను మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పరామర్శించారు. పామనగుండ్ల గ్రామానికి చెందిన భీమనబోయిన దుర్గమ్మ, ముత్తమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనం తరం భాస్కర్లబావి గ్రామానికి చెందిన కత్తుల యల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వేముల వీరేశం వెంట కట్టంగూరు మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుబ్బయ్య గౌడ్, మాజీ సర్పంచులు అయితగోని నారాయణ, కొరివి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, కనుకుల ధర్మారెడ్డి, పాలడుగు బాబు, కొమ్మనబోయిన సైదులు యాదవ్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, బండారు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ





# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 24

ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్క రించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్ర మైనదని ఆయన అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# నేటి నుంచి కెవిఆర్ కప్ సీజన్ 1 క్రికెట్ పోటీలు ప్రారంభం

విజేతకు రూ.1 లక్ష నగదు బహుమతి,షీల్డ్

క్రికెట్ పోటీలను ప్రారంభించనున్న ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి







నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 24 రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (రేజుళి) పేరు మీద ఎన్జీ కళాశాలలో ఈనెల 25 నుంచి జనవరి 12 వరకు కెవిఆర్ కప్ సీజన్1 క్రికెట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని కె.వి.ఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. మంగళవారం కెవిఆర్ కప్ ఆర్గనైజర్స్ గుండెగోని సాయి, పుట్టా రాకేష్,ఉమర్ షరీఫ్, షేక్ జహంగీర్ బాబా, నరేందర్ యాదవ్ తో కలిసి ఎన్జీ కళాశాలలో క్రికెట్ పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో తొలిసారిగా కె.వి.ఆర్ కప్ పోటీలను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 11 గంటలకు ఈ పోటీలను నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కె.వి.ఆర్ కప్ పోటీలలో 70 టీముల వరకు పాల్గొంటా యని వెల్లడించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతకు ప్రథమ బహుమతిగా రూ.1 లక్ష, ద్వితీయ బహుమతి రూ. 50 వేలు, తృతీయ బహుమతి రూ. 30 వేలు, చతుర్థి బహుమతి రూ. 20 అందజేయడం జరుగు తుందని పేర్కొన్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్మెన్ కు నగదు బొమ్మతోపాటు షీలను అందించడం జరుగుతుందని అన్నారు. క్రికెట్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, పలువురు పార్టీ శ్రేణులు, స్పాన్సర్స్, ఆర్గనైజర్, శ్రేయోభిలాషుల సహకారంతో కె.వి.ఆర్ కప్ పోటీలను క్రీడాభిమానులను అలరించే విధంగా నిర్వహిస్తా మని అన్నారు. పట్టణ ప్రజలు, కె.వి.ఆర్ అభిమానులు, క్రీడాభి మానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఈ క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ అశోక్, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్యపు ప్రచారాలను మానుకోవాలి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఉద్దేశించి సోమవారం బిగ్ టీవీలో అసత్యపు ప్రచారం చేసిన సంఘటనను ఖండిస్తూ మంగళవారం బిఆర్ఎస్ పట్టణ, మండల పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా భువనగిరి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేకుండా అభివృద్ధి చేశారని, అలాంటి వ్యక్తిపై కబ్జా చేసినట్టు చిత్రీకరించి చూపించడం, అసత్యపు ప్రచారాలను కుట్రపూరితంగా ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మొన్న జరిగిన లగచర్ల రైతులకు సంఘీభావంగా పట్టణంలో వినతి పత్రం సమర్పించడం, రైతులకు రైతుబంధు ఇవ్వాలని మీడియా సమావేశం ఏర్పాటు, పట్టణంలో దీక్షా దివాస్, రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించడం లాంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారని, ఇందిరా పార్క్ లో జరిగిన త్రిబుల్ ఆర్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నాలో రైతులకు మద్దతుగా నిలవడం ఇలా అనేక కార్యక్రమంలో పాల్గొంటున్నప్పటికీ కావాలని బిగ్ టీవీ వారు అసత్యపు ప్రచారాన్ని చేయడం సరైన పద్ధతి కాదని, రానున్న రోజుల్లో ఇలాంటి అసత్యపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్, మున్సిపల్ కౌన్సిలర్లు కాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్ నాయకులు పాల్గొన్నారు.



# దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి.

## బట్టుపల్లి అనురాధ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసేటట్లు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించాలని నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన అమిత్ షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ఆధునిక సమాజంలో బిజెపి సమానత్వాన్ని పాటించాలని చెబుతూనే నిండు సభలో అమిత్ షా అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేయడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు. యావత్ దేశ ప్రజలకు రక్ష భారత రాజ్యాంగం అని అలాంటి రాజ్యాంగాన్ని ఖూనీ చేయాలనే ఆలోచనలో బిజెపి అడుగులు వేస్తుందని తెలిపారు. దేశంలో బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టేలా ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరారు. అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించి దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు దిడ్డికాడి మైసయ్య, వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, చింతల శివ, మాటూరి కవిత, బండారి బాలమణి పాల్గొన్నారు.




# 15 రోజులుగా తెరుచుకోని మండల విద్యాధికారి కార్యాలయం

*బీబీనగర్ డిసెంబర్ 24, ప్రభాతవార్త:*

మండల విద్యాధికారి కార్యాలయం గత 15 రోజుల నుండి తెరవకపోవడంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయంకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. మధ్యాహ్న భోజన బిల్లులు, ఎం డి ఎం బియ్యం, పాఠశాల మానిటరింగ్, ఇతర ఆన్లైన్ పనులు తాత్కాలిగా నిలిచిపోయాయి. సమగ్ర శిక్ష కింద విధులు నిర్వహిస్తున్న ఎంఐఎస్ కోఆర్డినేటర్ కంప్యూటర్ ఆపరేటర్లు సీఆర్పీలు ఐఆర్పీలు పి టి ఐ లు మెసెంజర్లు వివిధ రకాల ఉద్యోగులు గత 15 రోజులుగా సమ్మె నిర్వహించడంతో ఈ సమస్య ఉత్పన్నమైనది. గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు విధానంలో చాలీచాలని వేతనంతో విధులు నిర్వహిస్తూ తమ హక్కుల కోసం సమ్మెబాట పట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా కోశాధికారి శ్రవణ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 28 రోజులు సమ్మె చేసిన నేపథ్యంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ పిసిసి హోదాలో ఉన్న నేటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తమ సమ్మెకు మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పోయారని అన్నారు. సంవత్సరం గడిచిన హామీలు నెరవేర్చలేదని తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఆపబోమని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కూడిన ఫే స్కేల్ వ్వాలని, ప్రతి ఉద్యోగి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న, చేసిన వారికి 25 లక్షల ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ విద్యాశాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ దానాన్ని తీసివేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం ఆపేది లేదని అన్నారు.





# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*బీబీనగర్ డిసెంబర్ 24, ప్రభాతవార్త:*

మండలంలోని జంపల్లి గ్రామంలో గల అయ్యప్ప స్వాముల సన్నిధానంలో సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామస్మరణంతో గ్రామం మార్మోగిపోయింది. అనంతరం స్వాములు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు



# భువనగిరి వార్త



# లబ్ధిదారులను గ్రామసభల్లో ఎంపిక చేయాలి

*అడ్డగూడూరు,డిసెంబర్ 24 ప్రభాతవార్త:*



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామపంచాయతీల్లో సభలు ఏర్పాటు చేసి ఎంపిక చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్ మంగళవారం పత్రిక ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులను ఎంపిక చేస్తారనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*వలిగొండ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పై ఎలాంటి ఆధారాలు చూపకుండా అతని ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రచారం చేసిన ఛానల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బిఆర్ఎస్




మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు తుమ్మల వెంక రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా అనేక సేవలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుని మనోభావాలను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఎంత మాత్రం నిజం కాదని, ఇలాంటి ఆరోపణలు మరోసారి పునరావృత్తమైతే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డేగల. పాండు యాదవ్, ఎడ్ల. నిరంజన్ రెడ్డి, ఐటిపాముల. ప్రభాకర్, పోలె పాక. సత్యనారాయణ, ఎండి అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల పాటు ఏపీజీవీబీ సేవలు బంద్

*బీబీనగర్ డిసెంబర్ 24, ప్రభాతవార్త:*

ఏపీజీవీబీ బ్యాంకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారుతున్న నేపథ్యంలో ఈ నెల 28వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు బ్యాంకు సేవల్లో అంతరాయం కలుగుతుందని బీబీనగర్ శాఖ మేనేజర్ శంకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ పే, ఫోన్ పే తదితర ఆన్లైన్ సేవలు సైతం అంతరాయ ఏర్పడుతుందని, ఈ నాలుగు రోజులు వినియోగదారులు సహకరించాలని కోరారు. తిరిగి 2025 జనవరి 1వ తేదీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా పూర్తి స్థాయి సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. ఖాతాదారులు సహకరించాలని కోరారు.



# తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త*

ప్రస్తుత వానాకాలం సీజనల్లో సన్నరకం ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులు దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యంతడిసి మొలకెత్తిందని రైతులు అయన దృష్టికి తీసకెళ్లగా అలాంటి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించారు. అనంతరం మార్కెట్‌యార్డులో నిర్వహిస్తున్న పశువుల సంతను సందర్శించి రైతులతో మాట్లాడారు. పశువుల సంత నిర్వహణలోఅధికారులు



అలసత్వం వహించకుండా మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, గ్రేడ్-2 రఘుపతిరెడ్డి, మార్కెట్ సహాయ కార్యదర్శి బాల్‌శెట్టి మధుబాబుగౌడ్, సూపర్‌వైజర్లు అరుణ్, శ్రీహరి, సిబ్బంది పురం రవి పాల్గొన్నారు.

# ప్రజాభిష్ఠం మేరకే నూతన పంచాయతీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

త్రిపురారం మేజర్ గ్రామపంచాయతీ విడదీసి, అదే గ్రామపంచాయతీలో అంతర్భాగమైన త్రిపురారం దుబ్బ ప్రాంతాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ప్రజాభీష్ట ం మేరకే జరగాలని బిజెపి మండల అధ్యక్షుడు పోలుగోటి హరీష్ అన్నారు. మంగళవారం త్రిపురారం గ్రామపంచాయతీని విడదీయవద్దంటూ ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు ఆలుగుపల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపురారం గ్రామపంచాయతీలో అంతర్భాగమైన దుబ్బా ప్రాంతం ఎలాంటి



అభివృద్ధికి నోచుకోకుండా, అభివృద్ధికి ఆ మడ దూరంలో ఉందని, అలాంటి ప్రాంతాన్ని నూతన గ్రామపంచాయతీ అనే పేరుతో విడదీయడం కొందరి రాజకీయ నాయకుల కుట్ర అన్నారు. ఆ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకే నూతన పంచాయతీ ఏర్పాటు పట్ల ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రెమడాల రమేష్, హుస్సేన్, మహేష్, వెంకటేశ్వర్లు బొంత శంకర్ తదితరులున్నారు.

# సర్పంచ్ పదవి ఎస్సీ కేటగిరీకి కేటాయించాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని మాటూరు గ్రామపంచాయతీని రాబోయే గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల్లో ఎస్సీ కేటగిరికి కేటాయించాలంటూ ఆ సామాజిక వర్గానికి చెందిన యువకులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కుహైదరాబాద్ లో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు కలకొండ శ్రీనివాస్, మడుపు అభిరామ్, కలకొండ శివ శంకర మల్లయ్య మాట్లాడుతూ 1995 నుండి రొ టే షన్ పద్ధతిలో గ్రామపంచాయతీలు దామాషా ప్రకారంగా జనాభా ప్రాతిపదికన గ్రామ పంచాయతీ రిజర్వేషన్లు ప్రకటిస్తున్నప్పటికీ మాటూరు గ్రామపంచాయతీ ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ



పరిధిలోని ఎస్టి జనాభా తర్వాత ఎస్సీ జనాభా అధికంగా ఉందని, దాన్ని విస్మ రించి తక్కువ జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి 2013లో కేటాయించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు ప్రతిపాదిస్తున్నందున ఎస్సీ సామాజిక వర్గానికి సర్పంచ్ పదవి కేటాయించాలని కోరారు. కొత్తపల్లి మహేష్, వడ్డే ఏ సు, ఉప్పరి మహేష్, కొత్తపల్లి శ్రీకాంత్ మడుపు నాగరాజు తదితరులున్నారు.

# ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే హుజూర్ నగర్ న్యాయస్థానాల ప్రాంగణంలోని ఈ సేవ కేంద్రాన్ని వర్చువల్ గా మంగళవారం ప్రారంభించారు. హుజూర్ నగర్ న్యాయస్థానాల తో పాటుగా రాష్ట్రంలోని వివిధ న్యాయస్థానాలలో ఏర్పాటు చేసిన 29 ఈ సేవ కేంద్రాలను కూడా ఆయన ఇదే విధంగా వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సేవా కేంద్రాల వల్ల కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయనీ, న్యాయస్థానాల కార్యకలాపాల ప్రక్రియ ప్రతి గడపకు చేరినట్లు అవుతుందని తెలిపారు. ఈ ఈ సేవా కేంద్రాల వల్ల ప్రతి ఒక్కరికి సమయం ఆదా అవుతుందని ఆయన వివరించారు. ఈ సేవ ద్వారా జైలులో ఉన్న ఖైదీలతో వారి కుటుంబ సభ్యులు ములాఖత్ ద్వారా మాట్లాడడం, జరిమానా చలనాలను చెల్లించడం, కోర్టులోని రికార్డుల నకలు తీసుకోవడం తదితర అనేక ప్రయోజనాలు వీటి ద్వారా లభిస్తాయని వివరించారు. సమీప భవిష్యత్తులో కోర్టులలో లో ఈ సేవా కేంద్రాల




సేవలను మరింత విస్తృత పరుస్తామని ఆయన వివరించారు. కక్షిదారు లందరూ ఈ సేవా కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా న్యాయస్థానాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రాన్ని సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు న్యాయశాఖ సిబ్బంది తో కలిసి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాది కొట్టు సురేష్, జిల్లా కోర్టు అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ సత్యావతి, నాజీర్, కవిత, మాధవి, జబ్బార్, అచ్చాలు, నరేష్, కిరణ్, నవీన్, శిరీష, మహేశ్వరి, సరస్వతి, రవి, సుకన్య, జానయ్య, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు చెల్లించేందుకు యాజమాన్యాలు ముందుకు రావాలి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :*

రైస్ మిల్లులో పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు చెల్లించేందుకు రైస్ మిల్లుల యజమానులు ముందుకు రావాలని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం పట్టణం లోని పద్మశాలి భవనంలో ఐ ఎన్ టి యు సి, బి ఆర్ ఎస్ కే వి, సిఐటియు కార్మిక సంఘాలకు చెందిన ఐ క్య సమావేశం సలిగంటి జానయ్య, సలవాది సైదులు, పర్వతాలు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యాలు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడానికి ముందుకు రావాలని కోరారు. అలాగే కార్మికులకు, డ్రైవర్లకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కే వి జిల్లా నాయకులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియు జిల్లా నాయకులు శీలం శ్రీను, ఐ ఎన్ టి సి నాయకులు బెల్లంకొండ గురువయ్య, చింతకాయల రాము, చిట్యాల అమర్నాథరెడ్డి, మేళ్లచెరువు మొక్కంటి, మేకపోతుల వీరబాబు, రెడ్డి వెంకన్న, ఎర్రయ్య, తిరపయ్య కోటేశ్వరరావు, ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు



## మిర్యాలగూడ వార్త

# అర్య వైశ్యుల ఐక్యతకు కృషి చేస్తా

## -జిల్లా అధ్యక్షులు గుండా నాగరాజు

*మిర్యాలగూడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త*



అర్య వైశ్యుల ఐక్యతకు తనవంతు కృషి చేస్తానని మిర్యాలగూడ అర్య వైశ్య యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండా నాగరాజుఅన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నాగరాజును మంగళవారం మిర్యాలగూడ కిరాణం మర్చంట్ అసోసియేషన్ అధ్వర్యంలోఅత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రజా సేవకు అవకాశం దక్కడం అదృష్టమని, అర్య వైశ్యుల్లో పేద విద్యార్థులకు యువకులకు నిరుద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమాభివృద్ధికి ఐక్యంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణ మర్చంట్ అసోసియేషన్అధ్యక్షులు మైలవరపు మురళి, పొలిశెట్టి యాదగిరి, సోమ చంద్రశేఖర్, అర్చకులు రవిశర్మ, శ్రీనివాస్, ఈదయ్య, కాశీ, రామలింగయ్య, కృష్ణ, బిజెపి యువమోర్చ రాష్ట్ర నాయకులు చిల్లంచర్ల అభి, జిల్లా ప్రధానకార్యదర్శి భరత్, నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -బీరాల విజయసింహారెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త*

ప్రైవేట్ వైద్య సేవలను విస్తృత పర్చడంలో భాగంగా మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం అపోలో రీచ్ హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య



శిబిరాన్ని నిర్వహించినట్లు హాస్పిటల్ మార్కెట్ ఇంచార్జి రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఅపోలో రీచ్ తరుపున బీరాల విజయసింహారెడ్డి అధ్వర్యంలో తన సొంత గ్రామంలో ఉచిత వైద్య అరోగ్య శిబిరాన్ని నిర్వహించడంసంతోషకరమన్నారు. మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన మెరుగైన కార్పొరేట్ తరహా వైద్యం అందించేందుకుఏర్పాటు చేసిన అపోలో రీచ్ హాస్పిటల్ ప్రజా అరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ తాజుద్దీన్, అత్యావసర వైద్య సేవలు నిపుణులు మల్లిఖార్జున్, డాక్టర్ నవీన్‌లు రోగుల్ని పరీక్షించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం ఇంచార్జి హరీష్‌రెడ్డి, రవి, మార్కెటింగ్ ఎండి రవికుమార్, మహేష్, కరుణాకర్, వైద్య అరోగ్య సిబ్బందితో పాటు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, అనంతరెడ్డి, గాలి సైదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, చెన్నారెడ్డి, రెమడాల శ్రీనివాస్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

*.త్రిపురారం. ప్రభాతవార్త:*

నిరుపేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ పెళ్లికి అడిగిందే తడువుగా తన వంతు సహాయం అందించి ఉదారత్వం చాటి ఆ బిడ్డ ఆపత్కాలంలో అండగా నిలిచాడు ఆ యువకుడు. వివరాల్లోకెళితే మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన అదిరేండ్ల దుర్గాప్రసాద్ తన చెల్లి పెళ్లి కొరకు సామాజిక సేవా కార్యకర్త మేకల వెంకట్ ని సహాయం అడగగా 5,000/ రూపాయల నగదుతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందించి తమ దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకునేందుకు ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారం అందిస్తానని, తన తండ్రి మాజీ సర్పంచ్ మేకల శ్యాంసుందర్ జ్ఞాపకార్థం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## మున్సిపల్ సర్వసభ్య సమావేశంకు హాజరైనఎమ్మెల్యే

*తిరుమలగిరి డిసెంబర్ 24 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపల్ సర్వసభ సమావేశం బుధవారం నిర్వహించారు సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీని పార్టీలకతీతంగా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు జిల్లాలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాల ఉంటూ ప్రజల కోసమే అందిస్తుందన్నారు ఎన్నికలో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఈ సమావేశంలో సభ్యుల ఆమోదంతో మున్సిపాలిటీలోని పెండింగ్ బిల్లులను మరియు పారిశుద్ధ కార్మికుల జీతాలు చెత్త బండ్ల డీజిల్ కావలసిన ఎకౌంటులను అందరి ఆమోదంతో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట మణికరుణ మున్సిపల్ వైస్ చైర్మన్ కేసిని సరళ కౌన్సిలర్స్ వై నరేష్ బత్తుల శ్రీనివాస్ గిలకత్తుల ప్రియలత పత్తేపురం సరిత. శ్రీలత రాజ్యలక్ష్మి జితేందర్ హనుమంతు మరియు తహసీల్దార్ హరి ప్రసాద్ ఎంఈఓ శాంతయ్య మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మెప్మా మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ యాప్స్ , వస్తువులపై అవగాహన కల్పించాలి

*ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట )*



నకిలీ వస్తువులపై, యాప్స్ పై ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల అధికారి డి రాజేశ్వర్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు జాతీయ వినియోగ దారుల దినోత్సవంను డిజిటల్ వినియోగం మరియు వర్చువల్ విచారణ ద్వారా వినియోగదారుల న్యాయం అనే థీమ్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్ లైన్ ద్వారా నే కొనుగోలు చేస్తున్నామని ఎది నకిలీ వస్తువో గుర్తించటం చాలా కష్టం కాబట్టి ప్రభుత్వ అనుమతులు ఉన్న యాప్స్ ను, వెబ్ సైట్ల ద్వారా మాత్రమే మొబైల్ లో ఉపయోగించాలని తెలిపారు. ఏమైనా నకిలీ వస్తువులు గుర్తిస్తే నల్గొండ లో గల వినియోగదారుల ఫోరం నందు పిర్యాదు చేయాలని అక్కడ వినియోగదారులకి ఉచితంగా సేవలు అందించి వినియోగదారులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. ఆన్ లైన్ లో సైబర్ మోసాల ద్వారా డబ్బులు కోల్పోతే గంట లోపల దగ్గరగల పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు డి ప్రేమ్ సాగర్, అసిస్టెంట్ డి ఎస్ ఓ శ్రీనివాసరెడ్డి, రేషన్ డీలర్లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

*ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట )*



దురాజుపల్లి పెద్దగట్టు జాతర యొక్క పరిసరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారు ఈరోజు పరిశీలించారు. జాతర యొక్క పరిసరాలను, దేవాలయ ప్రదేశాన్ని, రోడ్డు మార్గాలను, భక్తులు వేచి ఉండే స్థలాలు వాహనాల పార్కింగ్ ప్రవేశాల స్థితిగతులను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగినదని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లి జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని, పెద్దగట్టు జాతర యొక్క పోలీసు బందోబస్తు కావాల్సిన ఏర్పాట్లను పరిశీలించాలని స్థానిక పోలీస్ అధికారులకు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు తెలిపినారు, జాతీయ రహదారి వెంట వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా పని చేయాలని తెలిపారు. జాతర ప్రాంగణంలో కావాల్సిన రక్షణ ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళిక రూపొందించుకోవాలని ఇతర శాఖలతో సమన్వయంతో ముందుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. బందోబస్తు ప్రణాళిక పై స్పెషల్ బ్రాంచ్ దృష్టి పెట్టి పని చేయాలని అన్నారు. అనంతరం దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఎస్పీ వెంట దీలీశి రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక ఎస్సై మహేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

## తపాల జీవితబీమా పాలసీలపై అవగాహన ర్యాలీ

*మోతె,డిసెంబర్24,ప్రభాతవార్త:*




మండల పరిధిలోని ఉరుగొండ్ల గ్రామంలో మంగళవారం తపాల జీవితబీమా పాలసీలపై ఆర్‌పిఎల్ఐ,పిఎల్ఐ మాస్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గ్రామీణ తపాల జీవితబీమా పాలసీలు, వాటియొక్క లాభాలు, ఇన్సూరెన్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ తపాల జీవితబీమా పాలసీలు పూర్తిగా గవర్నమెంట్ ద్వారా ప్రజలకు అందజేయడం జరుగ ుతుందన్నారు. పాలసీలో చేరినవారికి అత్యధిక బోనస్, ఇన్సూరెన్స్ గవర్నమెంట్ ద్వారా కల్పించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట తపాలా జీవితబీమా అభివృద్ధి అధికారి జింజిరాల సైదులు, ఉర్లగొండ బ్రాంచ్ పోస్టు మాస్టర్. కె. నరహరి, సిరికొండ సబ్ బ్రాంచ్ పోస్టు మాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్లు లోకేష్; నవాబ్, మాధవి, సాయి, పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్

*ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట )*

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ప్రజలంతా శాంతి సామరస్యాలతో ఎదుటివారిపై జాలి కరుణ చూపాలని ఏసుక్రీస్తు చాటి చెప్పాడని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 35వ వార్డు కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్య కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని స్థానిక సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో భారీ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కుమారుడిగా ఏసుప్రభువు జన్మించి ప్రజలను పాపాల నుంచి కాపాడి సిలువతో మరణం పొంది మరల ప్రజల కోసం జన్మించాడన్నారు. ఏసుక్రీస్తు కృపతో అందరికీ మంచి జరగాలని ప్రజలంతా శాంతి మతసామరస్యంతో ఆనందంగా ఉండాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చర్చిలను క్రైస్తవుల ఆస్తులను రక్షించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. క్రైస్తవులకు చర్చిని ముస్లింలకు ఒక మసీదుని అభివృద్ధి చేయాలని ఆశయంతో తాను ముందుకు పోతున్నానని అందులో భాగంగా సూర్యాపేట సెంటినరీ బాప్టిస్ట్ చర్చిని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానన్నారు. ఇప్పటికే హిందువులకు పిల్లలమర్రి ఉండ్రుగొండ దేవాలయాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ ప్రభుదాస్ తో మాట్లాడి సమస్యలు తెలుసుకుని త్వరలో బ్రహ్మండంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం ప్రభుదాస్, చర్చి కమిటీ అధ్యక్షులు జాన్ సుమిత్ర, మర్రి నెహెమ్యా, నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ కౌన్సిలర్ షఫీ ఉల్ల, జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, ఫారూక్, నిమ్మల వెంకన్న, బైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్, వల్దాస్ దేవేందర్ తదితరులు ఉన్నారు.



## సూర్యాపేట వార్త

## ఇక నేటి నుండి ఇసుక రావాల పర్మిషన్

*తిరుమలగిరి డిసెంబర్ 24 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా బుధవారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మన ఇసుక మన వాహనం పథకం ద్వారా ఇసుక కొనుగోలు కొరకు మన మండలంలోని నందాపురం రీచ్ నుండి ఇసుక తోలుకొనుటకు పర్మిషన్ ఎవరైనాదని మండల తాసిల్దార్ హరిప్రసాద్ తెలిపారు.. కావున ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకొని కావలసినవారు ఇసుక కావలసినవారు ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోగలరు. ఆయన ఒక ప్రకటన కూడా తెలిపారు.

## యోగా పోటీలలో పతకాలు

*ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట )*



యోగ గంగోత్రి తెలంగాణ సంస్థ కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం లో శిక్షణ తీసుకున్న 19 మందికి రాష్ట్రస్థాయిలో బహుమతులు వచ్చినట్లు సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం లో శిక్షణ తీసుకున్న 22 మంది పాల్గొనగా ఫార్వర్డ్ బెండింగ్, బ్యాక్ బెండింగ్, స్టాండింగ్ బ్యాలెన్స్, ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గ్రూపులుగా ఆసనాలు పోటీలు నిర్వహించగా రాష్ట్రస్థాయిలో 9 గోల్డ్ మెడల్స్ ఏడు సిల్వర్ మెడల్స్,3 కాన్సోలేషన్ బహుమతులు గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగాను నేర్చుకోవాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో బహుమతులు పొందిన వార్కి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా చేసి శాషా కంపెనీ నిర్మించిన రేకులను తొలగించిన అధికారులు

*... రాజాపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త.*



రాజాపేట మండలం బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని 216/30 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా షాషా ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ నిర్మించిన రేకులను మంగళవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. సర్వేయర్, రెవెన్యూ అధికారులు మంగళవారం సర్వే చేపట్టారు. గతంలో రైతుల ఫిర్యాదు మేరకు తీన్మార్ మల్లన్న రంగంలోకి దిగారు. షాషా ప్రైవేట్ కమిటీ లిమిటెడ్ స్థలం ప్రభుత్వ భూమి కబ్జా పూర్తిస్థాయి విచారణ జరపాలని, పూర్తి నివేదికను కలెక్టర్ కు పంపి తగు చర్యలు చేపట్టాలని తీన్మార్ మల్లన్న గతంలో కోరారు. సర్వే విషయంపై పలు కారణాల వల్ల జాప్యం జరుగుతూ మంగళవారం సర్వే చేపట్టారు. రేకులతో నిర్మాణం జరిపారని, గేటును ఏర్పాటు చేసినట్లు, 30 ఫీట్లకు పైగా మట్టి రోడ్డు ఏర్పాటు చేసినట్లు అధికారుల దృష్టికి వచ్చింది దీంతో మంగళవారం షాషా కంపెనీ ఏర్పాటుచేసిన రేకుల నిర్మాణం తొలగించారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు షాషా కంపెనీ వారిని అడగగా ఆ నిర్మాణం తమది కాదని తెలిపారు. పూర్తిస్థాయి విచారణ సర్వే జరిపి తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని పట్టేదారు రైతులు డిమాండ్ చేశారు

వార్త ఎఫెక్ట్

## జలాల్‌పురం రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేసిన పోలీసులు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా భూధాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పురం గ్రామ శివారులోని చెరువు నందు గల రహదారి వద్ద ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస ప్రమాదాలపై మంగళవారం వార్త జాతీయ దినపత్రికలో "ఆదమరిస్తే జలసమాధే" " జలాల్‌పురం చెరువు రహదారి వద్ద జరభద్రం" అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి పోలీసు అధికారులు స్పందించారు. ప్రమాదాలను అరికట్టడానికి రాచకొండ కమీషనర్



ఆధ్వర్యంలో పోచంపల్లి ఎస్సై భాస్కర్‌రెడ్డి చెరువు వద్ద గల మలుపు నందు భారీ బారికేడ్లను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వాహనదారులకు కనిపించేందుకు బారికేడ్లపై రేడియం స్టిక్కర్లతో పోలీస్ లైన్ - డు నాట్ క్రాస్ అని, పోలీస్ లోగోతో పెద్దగా వ్రాయించారు. దీంతో భూధాన్‌పోచంపల్లి మండల వాసులు, ప్రయాణికులు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.




# బాధ్యత గుర్తించింది,ఆదర్శంగా నిలిపింది

- రోడ్డు పక్కన ప్రమాదంగా మంటలు
- స్వయంగా మంటలార్పిన సిఐ.

గరిడేపల్లి,డిసెంబర్ 24, ప్రభాతవార్త :

రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మంట పెట్టాడు...అది కాస్త పెద్దదిగా మారింది....పక్కనే విద్యుత్ ట్రాన్‌ఫార్మర్ ఉంది...ఇంకా కొంచె మంటలు ఎగిసి పడితే ప్రమాదం జరిగేది....ఆసమయంలో హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు అటుగా వెళ్తున్నారు....కనిపించిన సంఘటనతో జరిగే ప్రమాదాన్నిగ్రహించారు...అంతే...అది కారిగాతన బాధ్యత గుర్తించింది....వెంటనే తన వాహనాన్ని ఆపి వెంటనే అక్కడ ఉన్న చెట్ల కొమ్మలతో స్వయంగా మంటలను ఆర్పివేశారు....దీంతో పెద్ద ప్రమాదం తప్పింది...గుర్తించిన బాధ్యత ఆ అధికారిని ఆదర్శంగా నిలిపింది.....ఇదంతా మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులో మంగళవారం చోటుచేసుకుంది..గరిడేపల్లి శివారులో ఎంపిడివో కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులెవరో మంట పెట్టారు.అక్కడ చెత్త ఎక్కువగా ఉండటంతో మంటలు పెద్దవిగా మారి ప్రమాదంగా మారుతున్నాయి. అంతేకాకా ఈ మంటల పక్కనే 11 కెవి విద్యుత్‌లైన్లు ఉండటం, దీంతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అదే సమయంలో గరిడేపల్లి నుంచి హుజుర్‌నగర్ వెళ్తున్న సిఐ చరమందరాజు ప్రమాదాన్ని



గమనించి చాకచక్యంగా మంటలు ఆర్పివేశారు. అక్కడే ఉన్న కొంతమంది సిఐ స్పందించిన తీరును అభినందించడమే కాక, సంబంధిత ఫోటోలను సెల్‌లో బంధించారు.ఈసందర్భంగా సిఐ చరమందరాజు మాట్లాడుతు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు మంటలు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. తెలియక చేసే చిన్న పొరపాటు పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని దీంతో ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు.

## జాతీయ అవార్డు గ్రహీత పుల్ల శిరోమణి క్రిస్టఫర్

రాజాపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త.



రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన పుల్ల శిరోమణి క్రిస్టఫర్ 2024 సంవత్సరంలో జాతీయ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో జెసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీసెస్ అండ్ లీడర్‌షిప్ జాతీ అవార్డు 2024ను అందుకున్నారు. టీజేఎస్ నేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు పుల్ల శిరోమణి క్రిస్టఫర్ అందుకున్నారు. ఈ సందర్భంగా శిరోమణి మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులకు బోధనలో 42 సంవత్సరాల పాటు విధి నిర్వహణ చేసినందుకు మండల స్థాయి, ఎస్సీ ఎస్టీ జిల్లా స్థాయి ఉపాధ్యాయుల అవార్డును, సత్కారం పొందినట్లు అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విద్యాశాఖ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందినట్లు వివరించారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సమాజసేవ అనాథ పిల్లలకు దాదాపు 20 మంది పిల్లలకు ఉచిత వసతి భోజనము కుటుంబం ద్వారా అందించినట్లు చెప్పారు. తన భర్త పాకాల క్రిస్టఫర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ దాదాపు 18,000 మందికి అందజేసినట్లు, ఆయన సహకారం అధికంగా ఉన్నట్లు చెప్పారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ రాష్ట్ర ఫిలిం ఛాంబర్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, ప్రముఖ దీక్షితులు దైవజ్ఞ శర్మ, ఫౌండర్ చైర్మన్ వికెర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు

తిరుమలగిరి డిసెంబర్ 24 ప్రభాతవార్త



మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములుశాంతి, సావర స్యాలకు ప్రతీకగా జరుపుకునే క్రీస్తు జననం పండుగ క్రిస్మస్ అని తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. ఈసందర్భం గా ఆమె ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరనీయమని.. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన బోధనల ద్వారా మానవాళి సన్మార్గం వైపు నడవాలన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుతూ ప్రశాంతవతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని ఆమె కోరారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలు సీజ్.

శాయంపేట, డిసెంబర్24, ప్రభాతవార్త:

అక్రమ మట్టిని తరలిస్తున్న 3ట్రాక్టర్లు,1జెసిబి ని సీజ్ చేసి నలుగురు డ్రైవర్లు, మరొకరు బూర్గుల రాజకుమార్ పై కేసు నమోదు చేసామని ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై తెలి పిన వివరాల ప్రకారం శాయంపేట మండల కేంద్రంలో అక్రమ మట్టిని తీస్తున్నారని నమ్మదగిన సమాచార మేరకు అక్కడికి చేరుకోని ట్రాక్టర్ డ్రైవర్లను, జేసీ డ్రైవర్ ని విచారించగా శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన బూర్గుల రాజకుమార్ మమ్ముల్ని రమ్మన్నాడని, చెరువులో మట్టిని తీసి నేను చెప్పిన వారికే మట్టి పోయాలని చెప్పాడని ట్రాక్టర్ డ్రైవర్లు, జెసిబి డ్రైవర్ చెప్పారని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు దైనంపెల్లి రాజు, నాగుల గాని నాగరాజు, దైనంపల్లి విజయ్ తో పాటు జెసిబి ఆపిస్ కుమార్ పై వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

## .రాజాపేట లో దొడ్డి కొమరయ్య విగ్రహ ఏర్పాటు

రాజాపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటు కోసం మంగళవారం మండల కేంద్రములోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కురుమ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం మండల



అధ్యక్షుడు వస్పరి సుధాకర్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం , వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయుడు దొడ్డి కొమరయ్య విగ్రహం ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 27న రాజాపేటలో నిర్వహించే కురుమ సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రెండు దశాబ్దాలుగా బడుగు వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న టీజేఎస్ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ జాతీయ అవార్డు అందుకున్న నేపథ్యంలో వారిని మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నాయకులు మీస బాలమల్లయ్య, పుప్పాల నర్సయ్య, రేగు సిద్దులు, చీర మహిపాల్, మర్ల నాగరాజు, గవ్వల సిద్దేశ్వర్, చిన్నం బాలరాజు, బాల్ద శ్రీకాంత్, చేట్కూరి కుమార్, ఎమ్మ శ్రీను, ఎమ్మ భాస్కర్ కాకళ్ల ఉపేందర్, మాపు భాస్కర్, కాకళ్ళ శ్రీకాంత్, వస్పరి సిద్దులు, తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం( సూర్యాపేట )



జిల్లా ప్రజలకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఒక ప్రకటన జారీ చేశారు. .ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని పేర్కొ న్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఇంటర్ వర్సిటీ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ(బిజెడ్‌సి) ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్. రాకేష్ ఈనెల 27నుండి 31వ తేదీ వరకు చెన్నైలోని సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించే కోకో పోటీలకు కాకతీయ యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా అధికంగా ప్రోత్సహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆర్ట్స్ కళాశాల నుండి విద్యార్థులు అనేక క్రీడల్లో మంచిగా రాణిస్తున్నారని ఇప్పటివరకు అనేక బహుమతులు పొందినట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ విద్యార్థిని అభినందించారు.

## నేడు నేరేడుచర్లలో మంత్రి ఉత్తం పర్యటన

### .1.50 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన

నేరేడుచర్ల డిసెంబర్ 24 ప్రభాతవార్త.

రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రికెప్టెన్ నలమాదఉత్తంకుమార్ రెడ్డి ఈనెల 25న ఉదయం 11.00 గంటలకు నేరేడుచర్లలోని జాన్ పహాడ్ రోడ్డులో 1.50 కోట్ల రూపాయలఎస్ డి ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డిలు మంగళవారం తెలిపారు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన పాద పద్మా రాధన సేవ ఉత్సవం



*మేళ్లచెరువు డిసెంబర్ 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అష్టాదళ పాద పద్మారాధన సేవఉత్సవం, 9వ తిరుప్పావై పాశురపఠనం, పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకు మార్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీరామ మం దిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ స మేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీ భూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులుగుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వర ప్రసా దాచార్యులు, తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మిన ర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామ దేవ శివాచార్య, బొర్రా రాజగోపాలంతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహద పడతాయి

## హుజూర్నగర్ సర్కిల్లో తగ్గిన క్రైమ్



*నేరేడుచర్ల డిసెంబర్ 24 ప్రభాతవార్త*

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు అన్నారు మంగళవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో నేరేడుచర్ల,పాలకవీడు గరిడేపల్లి, నేరేడుచర్ల ఎస్ ఐలతో నిర్వహించిన క్రైమ్ సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గతంలో కన్నా హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో ఈ ఏడాది నేరాల సంఖ్యగణనీయంగా తగ్గిందన్నారు. గంజాయి అక్రమ రవాణా దందాలో 4 కేసులు నమోదు చేసి 27 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. నేరాల అదుపులో విజువల్ సాక్ష్యంగా సీసీ కెమెరాలు అత్యంత కీలకమన్నారు. నేరేడుచర్ల పట్టణంలో గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తొలగించారని కొన్ని కెమెరాలు పనిచేయడం లేదని పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో సమీక్ష చేసి పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ లలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై ప్రజలకు వివరించి చైతన్య పరుస్తున్నామన్నారు. ఇందులో భాగంగా నేరేడుచర్ల మండలంలో కల్లూరు, పెంచికల్ దిన్నె గ్రామాలలో 25 కెమెరాలను బిగించామన్నారు. అలాగే పాలకవీడు మండల కేంద్రాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరుకూడా ఖచ్చితంగా పాటించాలని లేనిచో ఇటీవల భారీగా సవరించిన పెనాలిటీలు విధిస్తామన్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల పాలకవీడు, గరిడేపల్లి ఎస్సైలు రవీందర్ నాయక్, లక్ష్మీ నరసయ్య, నరేష్ లు పాల్గొన్నారు

## రైస్ మిల్ డ్రైవర్ల వేతనాలు అలవెన్సులు పెంచాలి

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశపతి



*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

:రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్సులు పెంచడంలో మిల్లర్స్ అసోసియేషన్ నిర్లక్ష్యం గా వ్యవహరించడం తగదని పి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి అన్నారు. మంగళవారం రైస్ మిల్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో రైస్ మిల్లర్లు నిర్లక్ష్య ధోరణి వ్యవహరించ డంతో కార్మికుల సమ్మె నోటీస్ ఇవ్వాలని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరిగిన జనరల్ బాడీ సమావేశం లో తీర్మానం చేశారు. సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్ డ్రైవర్లకు ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి జరిగే వేతన అలవెన్స్ ల ఒప్పంద అగ్రిమెంట్ అక్టోబర్ 31 నాటికి పూర్తి అయిందని అన్నారు. గతంలో యాజమాన్యాలకు రెండు సార్లు కోర్కెల నోటీసులు ఇచ్చిన మిల్లర్స్ యాజమాన్యం స్పందించక పోవడం అన్యాయ మని రోషపతి అన్నారు. మిల్లర్లు తక్షణ మే కార్మికులు న్యాయ మైన సమస్యలు పరిష్కరించా లని రైస్ మిల్లర్స్ ను కోరారు. హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న అర్హులైన కార్మికులకి ఫణిగిరి గట్టు వద్ద మోడల్ కాలనీలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అలాగే అర్హులైన పేద కార్మికులకు పార్టీలకతీతంగా తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టి ఎన్ టి యు సి అనుబంధ రైస్ మిల్ డ్రైవర్ల అధ్యక్ష, కార్యదర్శులు గుండె పోయిన వెంకన్న, కంకణాల రామయ్య, నాయకులు చొప్పర కోటయ్య వెంకన్న , శ్రీను, బ్రహ్మం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి భక్తి శ్రద్దలతో పంచామృత అభిషేకం

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్24, ప్రభాతవార్త :*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ని క్షేత్రపాలుకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆకు పూజ, వడమాల ప్రసాదాలు స్వామి వారికి నివేదించి భక్తులకు పంపిణీ చేశారు . అలాగే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి నిత్య పూజలు గావించారు. గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి తొమ్మిదవ పాశురం విన్నవించారు. ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. ఆరగింపు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో టోర్నమెంట్ కు బూరుగడ్డ వాసి ఎంపిక

*హుజూర్ నగర్ రూరల్,డిసెంబరు24, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన గువ్వల కోటేశ్వరరావు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో టోర్నమెంట్ కు ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు . తమిళనాడు రాష్ట్రం తిరువారూర్ లోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు లో ఈనెల 27 నుండి 31వరకు జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో టోర్నమెంట్ లో పాల్గొనటానికి మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టు తరపున కోటేశ్వరరావు ఎంపిక అయ్యారని చెప్పారు . యూనివర్సిటీ లో పిజి మొదటి సంవత్సరం చదువుతున్న కోటేశ్వరరావు డిసెంబర్ 10 న జరిగిన ఖోఖో సెలెక్షన్స్ లో యూనివర్శిటీ స్థాయిలో ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ జట్టు తరపున ఎంపిక అయినట్లు వారు తెలిపారు . గ్రామానికి చెందిన యువకుడు సౌత్ జోన్ కోకో టోర్నమెంట్స్ కు సెలక్ట్ కావడంతో మిత్రులు , గ్రామస్తులు ,కుటుంబసభ్యులు అభినందించారు .




## వైభవంగా హనుమా చాలీసా పారాయణములు

*మేళ్లచెరువు డిసెంబర్ 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, సహస్ర నామ అర్చనలు, అభిషేకములు, హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత ్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిరుపేద గిరిజన కుటుంబాలకు న్యాయం జరగాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు డిసెంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రగట్టుతండాలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కార్య క్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరి శీలించారు. ఈ సందర్భంగా ఎం పిడివో మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ఇంటి సర్వే కార్యక్రమాల్లో ఇల్లు లేని నిరుపేద గిరిజన కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా సర్వే కార్యక్రమాలు ఉండాలని గ్రామ కార్యదర్శులను కోరారు. దరఖాస్తుదారులతో మాట్లాడి వారి కుటుంబ వివరాలను సమగ్రంగా తెలుసుకున్నారు. స్థానిక కార్యదర్శి దరఖాస్తుదా రుని వివరాలను యాప్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విధానాన్ని ఎంపిడివో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ మోసిన్‌తో పాటు దరఖాస్తుదారుని కుటుంబసభ్యులు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరేడుచర్ల కోదండ రామాలయంలో పూజలు అందుకుంటున్న దేవతామూర్తులు

*నేరేడుచర్ల డిసెంబర్ 24 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లో ని శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా ఈనెల 26న గురువారం ఉదయం 800 గంటలకు లక్ష తులసి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం తెలిపారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులఆధ్వర్యంలోపదిమంది వేద పండితులచే వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించే లక్ష తులసి పూజలో భక్తులు పాల్గొని తులసి దళాలు సమర్పించి శ్రీమన్నారాయణ దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ కోరారు,

## దద్దనాల చెరువు కాలనీ లో సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని దద్దనాల చెరువు కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు బై ముస్తఫా మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డికి మంగళవారం వినతిపత్రం ఇచ్చి కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అనేకచోట్ల సరైన రోడ్లు లేవని,మురుగు కాల్వలు లేక రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే చాలు రోడ్లన్నీ బురదమయంగా నీటితో నిండిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందన్నారు కాలనీకి సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, డ్రైనేజీలు మంజూరు చేయాలని కోరారు. 15 ఏళ్లుగా కాలనీలో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు అధికారులు వెంటనే స్పందించి



# యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్

ఖమ్మం డిసెంబర్ 24, ప్రభాత వార్త:
వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాటా డుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.



# కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, డిసెంబర్ 24, ప్రభాత వార్త :
కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోని 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తెలిపారు.




# ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులకు అభినందనలు

ఎడ్యుకేషన్ కెయూ, డిసెంబరు 24 ప్రభాతవార్త :
కర్ణాటకరాష్ట్రం బెల్గామ్ జిల్లాలో నిర్వహించిన జాతీయస్థాయి ఎన్‌సీసీ కాడేట్స్ ట్రెకింగ్‌క్యాంపులో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి ముగ్గురు ఎన్‌సిసి ఎయిర్ కాడేట్స్ అనిల్‌కుమార్, నవీన్, మహేష్ యొక్క ప్రతిభను గుర్తించి మొదటి బహుమతి సాధించారు. తెలియచేశారు. ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్ పాల్గొన్నారు.

# రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో క్రిస్ట్మస్ వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 24, ప్రభాత వార్త:
నక్షత్రాల వెలుగులో, దేవదూతల ప్రకాశంలో, పశువుల పాకలో లోకరక్షకుని జననం...యావత్ ప్రపంచానికి శుభదినం, ఆ శుభదిన వేడుకను రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో చిన్నారుల సమక్షంలో కేక్ కట్‌చేసి క్రిస్ట్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. క్రిస్ట్మస్ చెట్టుతో, నక్షత్రాల కాంతులతో దేవదూతల వేషధారణలతో చిన్నారులు ప్రాంగణమంత క్రీస్తు జన్మస్థలాన్ని తలపించేలా అలంకరించారు. కొందరు చిన్నారులు క్రిస్ట్మస్ తాత వేషధారణలో బహుమతులను తోటి స్నేహితులకు పంచారు. ప్రపంచ దేశాలకు శాంతి సందేశం ఇచ్చిన క్రీస్తు వేషధారణతో కొందరు చిన్నారులు అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ క్రిస్ట్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్క్ృతిక పండుగని, సర్వమతాల పట్ల అవగాహన కలిగిఉండాలని, శాంతి, క్షమాగుణం, కరుణ వంటి యేసుక్రీస్తు ఇచ్చిన సందేశాలను ప్రతి మనిషి తన జీవితంలో అలవర్చుకోవాలని, శత్రువులను సహితం ప్రేమించాలని విద్యార్థులకు సందేశమిస్తూ, అందరికి క్రిస్ట్మస్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి ,ప్రిన్సిపాల్ , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..

**రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం...**

**రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర**

**అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం..**

**ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు**

**కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె**

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 24 ప్రభాత వార్త
గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు, పలువురు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి యావత్ వీఆర్వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి విడదీయడమే కాకుండా గ్రామస్థాయి రెవిన్యూ రద్దుచేసి వీఆర్వోల భవిష్యత్తును అంధకారంలో నెట్టిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలు నిరసనలు తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అవినీతిపరులుగా గ్రామ రెవెన్యూ అధికారులను చిత్రీకరించి అవమానులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కోటి ఆశలతో ఉన్న వీఆర్వోలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు మిగతా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర సీఎల్‌పి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల చైర్మన్, రెవెన్యూ ఎక్స్ పర్ట్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చి రెడ్డి, కృషి ఫలితంగా మరియు డిప్యూటీ కలెక్టర్ సంఘం తెలంగాణ తాసిల్దారుల సంఘం కృషి ఫలితంగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో సమస్త విఆర్ఓ లకు ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడానికి కృషి చేసిన వారికి ప్రతి ఒక్కరికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరఫున గరిక ఉపేంద్రరావు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ చరిత్రలో భారతి చట్టం 2024 ఒక వరం..గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు ఈ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతుల భూ సమస్యలు స్థానికంగా వేగవంతంగా న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారం చేసే విధంగా చట్టంలో రూపకల్పన చేయటం అట్లాగే ఆప్షన్ విధానం మండల డివిజన్ జిల్లా స్థాయిలలో అవకాశం కల్పించడంతోటి దళిత, గిరిజన, సన్న కారు, చిన్న కారు మధ్యతరగతి, రైతులకు ఎంతో వెసులుబాటును కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గరికె ఉపేంద్ర రావు అన్నారు. రీ డిప్లయ్మెంట్ ద్వారా ఇతర ప్రభుత్వ శాఖల్లోకి బలవంతపు సర్దుబాటు ద్వారా అర్ధరాత్రి వేళ లాటరీ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగుల సిసిఏ రూల్స్, ఫండమెంటల్ రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న గత ప్రభుత్వ నిర్ణయం వలన వీఆర్ఓ లందరూ పూర్వపు సర్వీసులు పూర్తిగా కోల్పోయారు. పే ప్రొటెక్షన్ కోల్పోయారు, పదోన్నతులు కోల్పోయారు, డి గ్రేట్ చేయబడి అటెండర్లుగా, కామాటిగా, వంట కుక్కు, స్వీపర్లుగా, మహిళా జీపు డ్రైవర్‌గా, వార్డు అధికారిగా ఇలా అవమానింపబడి సమాజంలో మానవ హక్కులు కోల్పోయామని అన్నారు. ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఆందోళనలకు గురికావడమే కాకుండా జీసిసి లో పనిచేస్తున్న వారికి నేటికీ నెల వారి వేతనాలు రాక మనోవేదనతో ఆర్థిక భారం తట్టుకోలేక ఇద్దరు వీఆర్వోలు అకాల మరణం చెందటం చింతిం చదగిన అంశంగా భావిస్తున్నామని వారు తెలిపారు. గత ప్రభుత్వం నిరంకుశ విధానాల వలన మాకు జరిగిన నష్టాన్ని నేటి ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి గౌరవ రెవెన్యూ మినిస్టర్ గారికి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి అనేక దఫాలుగా సంఘం ఆధ్వర్యంలో మెమొరాండాలు సమర్పించి మా సమస్యల పరిష్కారానికి నివేదించుట మూలంగా మా సమస్యలను సానుకూలంగా తీసుకొని మాకు నేడు గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ పద్ధతి ద్వారా మమ్మల్ని తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు. నేటి ఆప్షన్ లో గత సర్వీస్ యొక్క పరిస్థితిని ప్రమోషన్ విధానాన్ని ఆప్షన్ ఫామ్ లో పొందుపరచలేదనే అంశం అనేది కొంత ఆందోళన కల్గిస్తున్నది. తప్పకుండా నేటి ప్రభుత్వం వీ ఆర్వోల న్యాయమైన గత సర్వీసును పరిగణలోకి తీసుకొని కామన్ సీని యారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని గౌరవ రెవిన్యూ శాఖ మాత్యు గారిని కోరారు. విలేకరుల సమావేశంలో తెలం గాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బంక కృష్ణ, షేక్ జానీ మియా, వజ్జ రామారావు, చర్ల శ్రీనివాస్, ధరావత్ భాస్కర్, కిషోర్, నెల్లూరు లవన్ కుమార్, బంక భాస్కర్, శ్రీ వాణి, మలీ శ్వరి, వాంకుడోత్ వెంకన్న, వస్త్రం ధన్నూరి బాలరాజు, చిట్టి మల్ల నాగేశ్వ రరావు, చీమల నాగేంద్ర బాబు, వందమంది పూర్వ వీఆర్వోలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలి

## కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన పార్లమెంట్ సభ్యుడు: చామల

*భువనగిరి రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లు మండిపడ్డారు. అంబేద్కర్ పై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రపంచంలోనే భారత దేశం అత్యున్నత విలువలు కలిగిన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం ఉందని ఆయన అన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని,రాజ్యాంగాన్ని మొదట్లో ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించేదని, మళ్ళీ అమిత్ షా మాటలతో మరోసారి పార్లమెంట్ సమావేశంలో స్పష్టం అయిందని అన్నారు. దళితులు,ఆట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి పట్ల, వారి జీవన విధానంపై ఏ ఒక్క రోజు కూడా మాట్లాడలేదని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పై చిత్తశుద్ధి లేదని దురహంకార, అధికార మదం ఎక్కి ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. (అబ్ కీ బార్ చార్సో బహార్) అన్న మాటలు ఏమయ్యాయని, పేద ప్రజల గుండె చప్పుడు అంబెద్కర్ అని,అంబెద్కర్ అంటేనే కనిపించని దేవుడు అని అన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా మేధావిని విమర్శించడం సిగ్గుచేటుగా ఉందని ధ్వజమెత్తారు. ఆయన చేసిన వ్యాఖ్యలను పార్లమె ంటు సేషన్ నుండి తొలగించాలని, దేశ ప్రజలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడి కక్కడ గేరవ్ చేసి నిలదీస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాల చైర్మన్ మహమ్మద్ ఊర్ రహమాన్ అవేస్ చిస్తి,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబురావు, నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, కుక్క దూగ సోమయ్య, నజీర్, కౌన్సిలర్లు , విద్యార్థి నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షాను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలి

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్ట సంతోష్

*రామన్నపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త*

పార్లమెంటు సాక్షిగా దేశ రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన అహంకారి, దేశ హోం శాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భట్ట సంతోష్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఏఐసీసీ ఇచ్చిన ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్



విగ్రహానికి పాలాభిషేకం చేశారు అనంతరం స్థానిక సుభాష్ సెంటర్లో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లా డుతూ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కల్లూరి శివ,రాహుల్ కంద గట్ల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరుద్దీన్ యువజన కాంగ్రె స్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్ గొలుసుల ప్రసాద్ కోట సుధాకర్ గురుకుల శివ మేడి శంకరయ్య బొడ్డు శంకరయ్య బొడ్డుపల్లి లింగయ్య బషీరుద్దవుల నోముల చిరంజీవి మహమ్మద్ అజార్ మోటె మహేష్ దవనం సాయి సుబ్బరాజు మహమ్మద్ కరీం రిజ్వాన్ రుద్రాల విక్కీ సాయి కేశ సందీప్ నవీన్ మచ్చ గిరి మేడి అంజి రాపోలు అమర్ లెంక్కల ఉమేష్ లెంక్కల కోటి లంకల దినేష్ అంబాల మహేష్ సలీం తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజ, అభిషేకాలు

*రామన్నపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లంకి గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్పా దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజను వారి స్వగృహంలో కన్నుల పండుగ నిర్వహించారు. ఆధ్వర్యంలో గణపతి సుబ్రహ్మణ్యస్వామిల పూజల అనంతరం కలశస్థాపన, అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. 18 మెట్ల పై పడిని వెలిగించి పరవశించి పోయారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మం లో భాగంగా వ్యక్తి నడవడిక మానవ జీవన విధానం భక్తి మార్గంలో నడవడానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందని, ప్రతి మనిషి తన జీవితంలో అయ్యప్ప దీక్ష తీసుకోవడంతో మానవ జన్మ పరిపూర్ణమవుతుందని తెలిపారు. తమ కుటుంబం గత 15ఏండ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని అయ్యప్ప స్వాములు దీక్ష తీసుకున్న నాటి నుండి కఠినమైన నియమనిష్టలతో దైవారాధనలో ఏ ఏలాగైతే ఉంటారో దీక్ష అనంతరం కూడా హిందూ ధర్మం పరిరక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం సర్పంచ్ దంపతులు అయ్యప్ప మాలధారులకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు ఎల్ల కృష్ణారెడ్డి మొగిలి రమేష్ గట్టు బాల్రెడ్డి ఢిల్లీ ప్రమోద్ రెడ్డి నర్సింగరావు పలు పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు



# శివాలయం నూతన పాలకమండలిని సన్మానించిన గ్రంథాలయ చైర్మన్

*భువనగిరి రూరల్ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయ నూతన పాలక మండలి చైర్మన్ కొల్లూరి రాజు, పాలకమండలి సభ్యులను మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యం.డి.అవేస్ చిస్తీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లా డుతూ నూతన పాలకమండలి ఆధ్వర్యంలో ఆలయం సర్వతోముఖాభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని ప్రభుత్వపరంగా ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయడంలో తమ వంతు కృషి చేస్తానని, పాలకమండలి సభ్యు లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు నరాల జంగయ్య యాదవ్, కాల్య స్వాతి, బచ్చు రాజేంద్రప్రసాద్, సోమ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



# డాక్టర్ రేట్ పట్టా అందుకున్న జువేరియా ఫాతిమా

*భువనగిరి,డిసెంబర్ 24 ప్రభాతవార్త*

భువనగిరి పట్టణానికి చెందిన జువేరియాఫాతిమా అనే విద్యార్థిని ఐదేళ్లపాటు వైద్య విద్యను అభ్య సించి,తాను చదివిన చదువులో అత్యంత ప్రతిభ కనబరిచి డాక్టరేట్ పట్టాను అందుకుంది.ఈ మేరకు మంగళవారం వైద్య విద్యార్థిని జువేరియా ఫాతిమా తాను వైద్య విద్యనభ్యసించిన సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాల డైరెక్టర్ చేతుల,మీదుగా డాక్టరేట్ పట్టాను స్వీకరించారు.సామాన్య మధ్య తరగతికి చెందిన జువెరియా ఫాతిమా ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు భువనగిరి పట్టణం లోనే పూర్తి చేసింది.అనంతరం సొంతంగా కష్టపడి చదివి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరచడంతో సిద్దిపేటలోని ప్రముఖ హంస వైద్య కళాశాలలో బిహెచ్ఎంఎస్ కోర్సులో చేరింది.5 సంవత్సరాల వైద్య విద్య పూర్తయిన అనంతరం ఒక సంవత్సరం పాటు హైదరాబాద్ లోని పలు ప్రభుత్వ,ప్రయివేట్ ఆసుపత్రుల్లో ఇంటెన్షిప్ పూర్తి చేసుకొని కళాశాల డైరెక్టర్ తోపాటు ప్రముఖుల చేతుల మీదుగా డాక్టర్ రేట్ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జువేరియా ఫాతిమా మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిరుపేద రోగులు ఖరీదైన వైద్యం చేయించుకోలేక పోతున్నారనే విషయాన్ని గమ నించి దృఢ నిశ్చయంతో ఇంటర్ పూర్తయిన వెంటనే ఆలోచించి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించాలన లక్ష్యంతో డాక్టర్ వృత్తిని ఎంచుకున్నట్లు తెలిపారు.త్వరలో భువనగిరి పట్టణంలో నూతన ఆస్పత్రిని ప్రారంభించి నిరుపేద రోగులకు వైద్య



సేవలు అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,అహ్మద్ జమాల్ షరీఫ్,ఫారోఖి మైనారిటీ జర్నలిస్టు ఫోరం యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, అహ్మద్,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇస్తియా క్,అహ్మద్,సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ రఫీలతో పాటు పలువురు పట్టణ ప్రముఖులు,డాక్టర్ పట్టా అందుకున్న జువేరియా ఫాతిమాను అబినందించారు.

# ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా మహిళలకు మెరుగైన వైద్యం అందుతుంది.....

## డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ యశోద

*వలిగొండ డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నందున మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ డివిజన్ డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ యశోద అన్నారు. మంగళవారం వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఆరు మండలాలలో మొత్తం 34,488 మంది మహిళలకు ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగిందని అన్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆరోగ్య మహిళా క్లినిక్ యొక్క వైద్య సేవలపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మహిళకు ఎలాంటి ఆరోగ్య సమస్య ఉన్న గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నామని,క్లిష్ట సమస్యలు ఉన్నట్లయితే జిల్లా ఆసుపత్రిలో అన్ని పరీక్షల నిర్వహించి, మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. ప్రతి మహిళ నిర్భయంగా ఆరోగ్య మహిళా క్లినిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళల కోసం ప్రత్యేకమైన మహిళా వైద్య నిపుణులను నియమించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*దేవరకొండ,(చందంపేట) డిసెంబర్24:*

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై గ్రామాలలో ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా చందంపేట మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను తనిఖీ చేసి మాట్లాడారు. ముందుగా ఆమె గాగిల్లాపూర్ గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెట్ వర్క్ సమస్య వల్ల సర్వే ఆలస్యం అవుతున్నదని సర్వే బృందాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క ఇంటిని సర్వే చేసేందుకు ఎంత సమయం పడుతుందని కలెక్టర్ సర్వే బృందాలను అడిగగా నెట్ వర్క్ అందు బాటులో ఉంటే 8 నిమిషాలు పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ సర్వేపై అవగాహన ఉందా? దేనికోసం సర్వే చేస్తున్నారో తెలుసా? అని అడిగారు. గ్రామంలో 621 అప్లికేషన్ల కు గాను ఇప్పటివరకు 138 దరఖాస్తులు సర్వే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శేఖర్ కలెక్టర్ కు వివరించారు . చాలామంది గ్రామాలలో లేకపోవడం ,నెట్ వర్క్ సమస్యల వల్ల సర్వే ఆలస్యం అవుతుంది అని పంచాయతీ కార్యదర్శి తెలుపగా, మరోసారి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ముందే టామ్ టామ్ చేయాలని చెప్పారు. ఒకవేళ ఎవ్వరైనా ప్రజాపాలన లో దరఖాస్తు ఇచ్చి ఉన్నప్పటికీ అప్లోడ్ కాకుంటే మరోసారి ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజా పాలన మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించాలని, అలా దరఖాస్తు చేసుకున్న కొత్త వారందరికీ ఒక నిర్ధారిత తేదీని ఇచ్చి వారి దరఖాస్తు లను సైతం పరిశీలించడం జరుగు తుందని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే దరఖాస్తులు తీసు కోలేదని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డులు, అలాగే ఉచిత విద్యుత్ వంటి వాటికీ కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బు య్యా పుల్లమ్మ అనే దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించడమే కాకుండా, ఆమెతో ముఖాముఖి మాట్లాడారు. సర్వే ఎందుకు చేస్తున్నారో తెలుసా ? అని బుయ్య పుల్లమ్మని అడగగా ఇండ్ల కోసం అని బదులు ఇచ్చారు. నీకు ఇల్లు ఇస్తే ఎక్కడ కట్టుకుంటావని ప్రశ్నించగా? స్థలం ఉందని కొత్త స్థలంలో ఇల్లు నిర్మించుకుంటానని పుల్లమ్మ బదులిచ్చారు. అనంతరం కలెక్టర్ హాంఖ్య తండా లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఇప్పటివరకు గ్రామంలో (83) దరఖాస్తులు సర్వే చేశామని ,మంగళ˘వారం ఉదయం నుండి 8 ఇండ్లు చేశామని , సర్వర్ సమస్య వల్ల ఉద యం నుండి కేవలం ఎనిమిది ఇండ్లు మాత్రమే చేసినట్లు పంచాయతీ కార్య దర్శి కలెక్టర్ కు వివరించారు. కేతావత్ పార్వతి నారాయణ దరఖాస్తు దారు ఇంటికి వెళ్లి అక్కడ ఆమెకు సంబంధించిన వివరాలను కలెక్టర్ సమక్షంలో అప్లికేషన్ లో అప్లోడ్ చేయించారు. తండా మొత్తం 291 దం˘ఖాస్తులకు గాను ఇప్పటివరకు 95 పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వివరించారు. కొత్త స్థలాలకు సంబంధించి ఎలాంటి దృవపత్రాలు లేని వారి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు .ఆ తర్వాత జిల్లా కలెక్టర్ మూర్పు నూతల గ్రామంలో సర్వేను తనిఖీ చేయగా ఈ గ్రామంలో 384 దరఖాస్తుల గాను, ఇప్పటివరకు 143 దరఖాస్తులను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. చాలా మంది హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లినందున ఆలస్యం అవుతున్నదని, వారందరికీ సమాచారం ఇచ్చామని ఎంపీడీవో లక్ష్మి కలెక్టర్ కు తెలియజేయగా వాట్సాప్ ద్వారా సమాచారం అందించి అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ ను తమ దగ్గర ఉంచుకోవాలని, సర్వే గడువు ముగిసిన తర్వాత తిరిగి అలాంటివారికి సర్వే చేయడం జరగదని స్పష్టం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి జాకబ్, ఆర్డీవో రమణారెడ్డి, చందంపేట ఎంపీడీవో లక్ష్మి ఉన్నారు ,



# సమగ్రమైన ప్రణాళికలు రూపొందించుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి డిసెంబర్ 2 4 ప్రభాతవార్త :*

రుణమాఫీ, రైతు బీమా, పీఎం కిసాన్, విత్తనాలు,ఎరువులు, పురుగుల మందు పై జిల్లా వ్యవసాయ అధికారులతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మంగళవారం మినీ మీటింగ్ హాల్లో సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే యాసంగి పంట కోసం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలను రూపొందించాలని కోరారు. రైతులకు ఎరువులను అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలన్నారు. చనిపోయిన రైతు కుటుం బాల వారికీ రైతు బీమా డబ్బులు తొందరగా అందేలా చూడాలన్నారు. పీఎం కిసాన్ క్రింద రైతులకు వచ్చే డబ్బులను ఎలాంటి ఆటంకం లేకుండా ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్ చేయించాలన్నారు. పీఎం కిసాన్ అర్హులైన రైతులకు మాత్రమే వర్తించేలా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఏడిఓ నీలిమ, ఎంఏఓఎస్ లు, ఏడీఓఎస్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోటిరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు

*మిర్యాలగూడ, డిసెంబర్ 24*



*ప్రభాతవార్త*

క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్సీ కోటిరెడ్డి క్రిస్టియన్లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలోఅనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికి అదర్శప్రాయమన్నారు.

# వినియోగదారులకు చైతన్యం కలిగించాలి: జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

వినియోగదారులు ఎక్కడ నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్య అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. పౌరస రఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు.ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు వారికి అండగా నిలబడి సేవలందించాలని కోరారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్థకత అని తెలిపారు. రైతులను చైతన్య పరిచే విధంగా పాటల రూపంలో వినియోగదారులకు చైతన్య పరచాలని వినియోగదారుల సేవా సంఘాలను కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ˘మనిషి పుట్టుక నుండి మరణం దాకా అడుగడుగునా వినియోగదారుడే" అని తెలుపుతూ మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో డిజిటల్ సేవలు ఆన్ లైన్ సేవలు అందుతున్నట్లే వాటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కూడా ఆన్ లైన్ వర్చువల్ విధానంలో జరపడం వలన వినియోగదారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని తెలిపారు . జిల్లా గ్రామీణ అభివృ ద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళల ద్వారా డిజిటల్ విద్యతో సమాంతరంగా వినియోగదారుల విద్యావిజ్ఞానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సంవత్సరం ప్రత్యేక అంశంగా˘ వర్చువల్ విధానంలో వినియోగదారుల కేసుల పరిష్కారం ˘ కాగా ఈ విషయంపై వినియోగదారుల సంస్థల తరఫున శ్రీనివాసరావు మరియు బాలేశ్వర్ పాల్గొని ప్రసంగించారు. వినియోగదారులకు సరైన సేవలు నాణ్యత లోపం లేని వస్తువులు అందించడమే వినియోగదారుల చట్టం ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫ˘రాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి జగదీష్ కుమార్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్, జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ రోజా రాణి, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని అక్రమిస్తే చర్యలు తప్పవు

*మిర్యాలగూడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 14లో గుర్తించిన ప్రభుత్వ భూమిని ఎవరైనా అక్రమిస్తే చర్యలు తప్పవని మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ భూమి య1-08లను గుర్తిస్తూ సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయాల మేరకు ప్రభుత్వ అస్తుల పరిరక్షణే ధ్యేయంగా సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అదేశాల మేరకు సూచిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయన వెంట మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఠాకూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364